RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 153 పేజీలు - 08 వెల - 02/- శనివారం 26 ఏప్రిల్ 2025

## సిఎం రేవంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట



**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్25:** సిఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. నాంపల్లి ఎక్సైజ్ కోర్టులో కేసు విచారణకు వ్యక్తిగత హాజరు హాజరు నుంచి రేవంత్‌రెడ్డికి న్యాయస్థానం మినహాయింపు నిచ్చింది. ఈ కేసులో రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా హాజరు కావాలని నాంపల్లి ఎక్సైజ్ కోర్టు గతంలో ఆదేశాలు జారీ చేసింది. అయితే, ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న రేవంత్ రెడ్డికి అధికారిక కార్యక్రమాల వల్ల కోర్టుకు హాజరు కావడం సాధ్యం కాదని ఆయన తరఫు న్యాయవాదులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు, రేవంత్ రెడ్డికి వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపునిస్తూ తీర్పు వెలువరించింది. ఈ తీర్పుతో రేవంత్ రెడ్డికి కొంత ఊరట లభించినట్లు యింది. అయితే, ఈ కేసులో న్యాయస్థానం తదుపరి విచారణను కొనసాగించనుంది. ఈ వివాదం 2024 మే 5న కొత్తగూడెంలో జరిగిన

వివరాలు 2లో

## పాక్ పౌరుల జాబితా పంపండి



- రాష్ట్రాల సిఎంలకు అమిత్ షా ఆదేశం
- అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు

**అక్షర వేదం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 25:** ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల తో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో

వివరాలు 2లో

## కేసీఆర్ తెలంగాణ జాతిపిత పాటను విడుదల చేసిన కేటీఆర్



## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం



- ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం
- శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్

**అక్షర వేదం/శ్రీనగర్,ఏప్రిల్ 25:** పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవా దాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్

వివరాలు 2లో

## నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

- సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి







## సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి నోటీసుల జారీ

- నిరాకరించిన ఢిల్లీ కోర్టు

## ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కన్నుమూత



**అక్షర వేదం/బెంగళూరు,ఏప్రిల్ 25:** ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూ రులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదాబాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు. 1990 నుంచి 1994 వరకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్‌గా పని చేశారు. 1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు– భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్‌గా సేవలు అందించారు. జెఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు.

వివరాలు 2లో

## ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

- మద్దతు ధరలు రాక దళారులను ఆశ్రయిస్తున్న రైతులు
- వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హరీష్ రావు



**అక్షర వేదం/సిద్ధిపేట,ఏప్రిల్ 25:** వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట వంటి జిల్లాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు– చేయకపోవడం వల్ల రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని

వివరాలు 2లో



## పాక్ పౌరులు తోణం దేశం విడిచి వెళ్లాలి

- ప్రకటన విడుదల చేసిన డిజిపి

## జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

- వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు
- బిఆర్ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్25:** రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టుపై అధ్యయం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమా ర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టు రావడంతో బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్

వివరాలు 2లో

# సిఎం రేవంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

'జన జాతర' సభలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో మొదలైంది. తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్లను రద్దు చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై బిజెపి నేతలు తీవ్రంగా స్పందించారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టులో రేవంత్ రెడ్డిపై ఫిర్యా దు చేశారు. కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లుగా నకిలీ వీడియోను సృష్టించి, దానిని సోషల్ మీడియాలో షేర్ చేశారని ఆయన ఆరోపించారు. ఈ ఫిర్యాదుపై రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. ఈ విచారణను జూన్ 12వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు న్యాయస్థానం వెల్లడించింది. దీంతో రేవంత్‌రెడ్డికి తాత్కాలికంగా ఊరట లభించింది.

# కేసీఆర్ తెలంగాణ జాతిపిత పాటను విడుదల చేసిన కేటీఆర్



**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్25:** కేసీఆర్ తెలంగాణ జాతి పిత పాటను మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌తో కలిసి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బంజారాహిల్స్ నందినగర్‌లోని తన నివాసంలో విడుదల చేశారు. ఈ పాటను మానుకోట ప్రసాద్ రచించగా, గానం సాకేత్ అందించారు. ఈ పాటకు స్వరాలు మిథున్ కూర్చారు. డీవోపిగా అజయ్ కొడం కొనసాగగా.. దీనికి సహకారం మద్దెల సందీప్ అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు దయాకర్‌రెడ్డి, నేవూరి ధర్మేందర్‌రెడ్డి, పల్లా ప్రవీణ్‌రెడ్డి, వల్లమల్ల కృష్ణ, బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల సతీష్, కల్లెట్లపల్లి శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

2003–2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు– మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా రంగన్ పని చేశారు. ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్‌గా ఉంది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచినట్లు– కుటుంబసభ్యులు వెల్లడించారు. కస్తూరిరంగన్ 1990–1994 వరకు యూఆర్‌ఎసీ డైరెక్టర్‌గా పనిచేశారు. అనంతరం ఆయన 9 ఏళ్లపాటు– (1994–2003) ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయాంలో ఇస్రో తొలి లూనార్ మిషన్‌కు అడుగులు పడ్డాయి. జేఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003–09 మధ్య రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే, 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు.

# సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి నోటీసుల జారీ

## - నిరాకరించిన ఢిల్లీ కోర్టు

**అక్షర వేదం/న్యూఢిల్లీ:ఏప్రిల్25:** 'నేషనల్ హెరాల్డ్ ' మనీ లాండరింగ్ కేసులో కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తదితరులకు నోటీసులు జారీచేసేందుకు ఢిల్లీ కోర్టు శుక్రవారం నిరాకరించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడి) ఫిర్యాదు (అభియోగపత్రానికి సమానమైనది)ను కొత్త చట్టం నిబంధనల కింద విచారణకు స్వీకరించలేమని ప్రత్యేక జడ్జీ విశాల్ గోగ్నే తెలిపారు. 'అభియోగపత్రంలో కొన్ని దస్తావేజులు మిస్ అయ్యాయి. వాటిని ఈడి దాఖలు చేయాలని ఆదేశించడం జరిగింది. ఆ తర్వాతే నోటీసు ఇవ్వాలో వద్దో అన్నది కోర్టు నిర్ణయిస్తుంది' అని స్పష్టం చేసింది. 'తామేమి దాచడం లేదు' అని ఈడి కోర్టుకు తెలుపుకుంది. కాగా జడ్జీ విచారణను మే 2కు వాయిదా వేశారు.




# పాక్ పౌరుల జాబితా పంపండి

(మొదటి పేజీ తరువాయి)

నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్‌ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. జమ్మూ కాశ్మీర్‌లో అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. అందులోభాగంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ క్రమంలో భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులకు జారీ చేసిన వీసా గడువు ఏప్రిల్ 27వ తేదీతో ముగిస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ లోపు వారంతా దేశం వీడి వెళ్లవలసి ఉంటు–ందని పేర్కొంది. దీంతో భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు ద్వారా తమ దేశానికి తిరిగి ప్రయాణమయ్యారు. తమ బంధువులను కలుసుకునేందుకు తాము 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని వారు పేర్కొన్నారు. అంతేకాదు.. ఈ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ–వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్థాన్ రాయబారి కార్యాలయంలోని దౌత్యవేత్తతోపాటు– మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందుకోసం వారికి వారం రోజుల గడువు విధించింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు సింధు జలాలను నిలిపివేసింది. అలాగే అటారీ సరిహద్దును మూసి వేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. దాదాపు 3 గంటల పాటు– జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకొంది.

# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటుంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు–న్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

# ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. క్వింటాకి 2,320 రూపాయలు మద్దతు ధర రావాల్సి ఉండగా దళారులకు 2 వేలు, 2,100 రూపాయలకే అమ్ముకుంటున్నారని చెప్పారు. ఇది రైతు కంటక ప్రభుత్వం అని హరీశ్‌రావు అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి సగం మందికి చేయలేదని.. రైతు బంధుని వానకాలంలో ఎగ్గొట్టి యాసంగిలో రెండు మూడు ఎకరాలకే ఇచ్చారని తెలిపారు.అకాల వర్షాలు, వడగండ్ల వానల భయంతో రైతులు కల్లాల్లోనే ధాన్యాన్ని దళారులకు అమ్ముకునే దుస్థితి నెలకొందని హరీశ్‌రావు అన్నారు. గతేడాది వానాకాలంలో మొత్తం 1 లక్షా 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి, కేవలం 52 వేల మెట్రిక్ టన్నులే సేకరించగలిగిందని అన్నారు. మిగతా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బయటకు వదిలేసిందని.. అంటే మూడొంతుల్లో ఒక వంతు మాత్రమే కొనుగోలు చేయగలిగిందని అన్నారు. రెండొంతుల ధాన్యాన్ని రైతులు తక్కువ ధరకు అమ్ముకున్నారని చెప్పారు. యాసంగి పంటకు కూడా ప్రభుత్వంలో అదే నిర్లక్ష్యం కనబడుతోందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలు, గాలి దుమారం వల్ల మూడు నాలుగు లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నది. అందుకు ఎకరాకి 20 వేల రూపాయలను ఇన్‌పుట్ సబ్సిడీగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ల ద్వారా నివేదిక తెప్పించుకొని రైతులను ఆదుకోవాలన్నారు. నంగునూరు మండలం పాలమాకుల వద్ద కొనుగోలు కేంద్రంలో వడ్లు కొని వారం అయినా ఇంకా రైతులకి డబ్బులు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏమో 48 గంటల్లో రైతులకు డబ్బులను అకౌంట్‌లో వేస్తున్నామని హైదరాబాద్‌తో చెబుతారని అన్నారు. గన్నీ బ్యాగులు నాణ్యంగా లేకపోవడం వల్ల హమాలీలకు ఇబ్బందిగా ఉందని.. తూకంలో క్వింటాకి రెండు కిలోలు తరుగు తీస్తున్నారని మండిపడ్డారు. అటు– అకాల వర్షాలు, ఇటు– రైతు బంధు, మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని వెంటనే ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పోన్ ట్యాపింగ్ కేసులో వాదనలు

## ● మాజీ ఐజి ప్రభాకర్ రావు బెయిల్ పిటషన్‌పై విచారణ

**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్25:** తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశమైన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐజీ ప్రభాకర్‌రావు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఆయన తరఫున ప్రముఖ న్యాయవాది సి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ప్రభాకర్‌రావు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారని, ముందస్తు బెయిల్ ఇస్తే వెంటనే హైదరాబాద్ వస్తారని కోర్టుకు వివరించారు. ఆయన 30 ఏళ్లకు పైగా వివిధ హోదాల్లో పని చేశారని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆయన క్యాన్సర్‌తో బాధపడుతున్నారని వివరించారు. ఇదే కేసులో నిందితుడిగా ఉన్న శ్రవణ్‌రావు ముందస్తు బెయిల్ పొందారని, అందువల్ల ప్రభాకర్‌రావుకు కూడా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. బెయిల్ ఇస్తే దర్యాప్తునకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని, రాజకీయ కక్ష సాధింపు చర్యగా ఫోన్ ట్యాపింగ్ కేసు పెట్టారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ సాక్ష్యాలను ధ్వంసం చేశారన్నది నిజం కాదని వాదించారు. పోలీసుల తరఫున సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. 65 ఏళ్ల వయసుందన్న సాకుతో ప్రభాకర్‌రావు దర్యాప్తు నుంచి తప్పించుకోలేరన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు– పూర్తి ఆధారాలు ఉన్నాయని, హార్డ్‌డిస్క్‌లను ధ్వంసం చేసి నీళ్లలో పడేసినట్లు దర్యాప్తులో తేలిందని లూథ్రా న్యాయస్థానానికి వివరించారు. ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయొద్దని కోరారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం.. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది.

# మంత్రి పొంగులేటి పిఎల పేరుతో వసూళ్లు

## ● ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు



**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్25:** ఈజీమనీకి అలవాటు పడి సైబర్ మోసాలకు పాల్పడే వారు కొందరైతే.. మరికొందరేమో పొలిటికల్ లీడర్స్‌ను అడ్డం పెట్టుకుని సంపాదించాలని చూస్తుంటారు. తప్పు చేస్తే ఎప్పటి–కై–నా దొరకాల్సిందే కదా.. ఇదే రీతిలో ఇద్దరు వ్యక్తులు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్సనల్ అసిస్టెంట్స్ మంటూ అమాయకులను మోసం చేస్తున్నారు. చివరికి వీరి బాగోతం బట్టబయలు కావడంతో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్సనల్ అసిస్టెంట్ ( పిఎ) ల మని చెప్పి అమాయకులను మోసగిస్తున్న ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి ( 34), మచ్చ సురేష్ ( 30) హైదరాబాద్ నాగోల్‌లో నివాసముంటున్నారు. వీరు మంత్రిగారి పీఏలమంటూ రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫోన్లు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఇక నుంచి తన పీఏలమంటూ ఎవరైనా ఫోన్ చేస్తే, ఎలాంటి చిన్న అనుమానం కలిగినా సచివాలయంలోని తన కార్యాలయం 040–23451072 /040–23451073 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు. ఎవరైనా ఈ విధంగా అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

## ● సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి




**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్25:** హెచ్‌ఐసీసీలోని నోవాటెల్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' జరుగుతోంది. పెట్టుబడులు, న్యాయం, అహింస, ప్రపంచ శాంతి లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నారు. వివిధ దేశాల నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులకు ఘనస్వాగతం లభించింది. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా కళాకారులు, పలువురు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. బోనాల డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలతో సదస్సుకు వారిని ఆహ్వానించారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు విదేశీ ప్రతినిధులు మంత్రముగ్ధులయ్యారు.భారత్ సమ్మిట్ – 2025 లో డెలిగేట్స్ సదస్సులో సమాచార పౌర సంబంధాలు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపాల్గొన్నారు. ఎంపీ లు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఫిన్ ల్యాండ్, థాయ్ లాండ్, బ్రిటన్ తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ.సదస్సుకు సమన్వయ అధికారిగా వ్యవహరించారు.

# జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

(మొదటి పేజీ తరువాయి)

డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్‌ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భు తాలు సృష్టిస్తున్నా మని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక చూసి బీఆర్‌ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్‌ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఎన్‌డీఎస్‌ఏను రేవంత్ రెడ్డినో.. నేనో వేసింది కాదు. దేశంలో బెస్ట్ ఎక్స్‌పర్ట్స్ ఎన్‌డీఎస్‌ఏలో ఉన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌డీఎస్‌ఏ వచ్చిందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నాము అని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు..కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

# పాక్ పౌరులు తోణం దేశం విడిచి వెళ్లాలి

## ● ప్రకటన విడుదల చేసిన డిజిపి

**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్25:** తెలంగాణలో వీసాలతో ఉన్న పాక్ పౌరులు వెంటనే దేశం విడిచి వెళ్లాలని, లేకుంటే చటంటప్రకారం చర్యలు తప్పవని డిజిపి హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్తాన్‌ను అన్ని రకాలుగా దెబ్బ కొట్టడానికి సిద్ధమైంది. ఇందులో భాగంగా పాకిస్తానీల వీసాలను రద్దు చేసింది. 48 గంటల్లో పాకిస్తానీలు దేశం వదలి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఇక, తెలంగాణ పోలీసులు శాఖ కూడా వీసాల రద్దు నేపథ్యంలో రాష్ట్రంలో ఉంటున్న పాకిస్తానీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో ..తెలంగాణలో ఉన్న పాకిస్తానీలు వెంటనే తమ దేశానికి వెళ్లిపోవాలి. పాకిస్తానీల వీసాలు 27 తర్వాత పనిచేయవు. మెడికల్ వీసాల మీద ఉన్నవారికి ఏప్రిల్ 29 వరకు మాత్రమే గడువు ఉంది. లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన వారికి ఈ నిబంధన వర్తించదు. పాకిస్తానీలు తమ దేశానికి అటారి బార్డర్ నుంచి వెళ్లొచ్చు. ఈనెల 30 వరకు అటారి బార్డర్ తెరుచుకుని ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పాకిస్తానీలు తమ దేశానికి వెళ్లిపోవాల్సిందే. ఒకవేళ అక్రమంగా తెలంగాణలో ఉంటే న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



## సిమెంట్ రోడ్డుపై ఉన్న మట్టి తొలగించాలని గ్రామస్థుల విజ్ఞప్తి





**అక్షర వేదం/మల్దకల్:** మల్దకల్ గ్రామంలో సిమెంట్ రోడ్డుపై పేరుకున్న మట్టిని తొలగించాలని గ్రామ ప్రజలు స్థానిక పంచాయితీని కోరుతున్నారు. రోడ్డుపై మట్టి ఉన్న కారణంగా ద్విచక్ర వాహనదారులు తరచూ స్లిప్ అయ్యే ప్రమాదానికి గురవుతున్నారు. ఇటీవలి రోజుల్లో పలువురు చిన్నపాటి గాయాలతో తప్పించుకోగా, కొందరు మాత్రం తీవ్రంగా గాయపడ్డారు. గ్రామస్థులు అంటున్నారు: "ఈ రోడ్డు ప్రధాన రహదారి కావడంతో రోజూ వందలాది వాహనాలు ఇక్కడ ప్రయ నిస్తుంటరు. మట్టి కారణంగా పిల్లలు, వృద్ధులు కూడా నడవ డానికే భయ పడుతున్నారు. పంచాయితీ అధికారులు తక్షణమే స్పందించి మట్టిని తొలగించాలి."పరిస్థితిని పరిశీలించిన పంచాయితీ కార్యదర్శి తెలిపారు: "మట్టిని తొలగించేందుకు చర్యలు చేపట్టుతున్నాం.త్వరలోనే శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తాము."

## వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు...



**అక్షర వేదం/పెద్దపెల్లి:** జూలపల్లి మండలంలోని వడ్కాపూర్, వెంకట్రావుపల్లి, కాచాపూర్, కీచులాటపల్లి, కుమ్మరికుంట గ్రామాల్లో సింగిల్ విండో , ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూహెచ్ మంథనిలో ఏడో రోజు కొనసాగుతున్న సమ్మె



**అక్షర వేదం/రామగిరి:** జేఎన్టీయూహెచ్ మంథని ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కాంట్రాక్టు అధ్యాపకులు స్టేట్ కోఆర్డినేషన్ కమిటి పిలుపు మేరకు నిరవధిక సమ్మెను ఏడో రోజు వినూత్నంగా కొనసాగించారు.రాష్ట్రం లోనే అత్యంత ప్రమాద స్థాయి లో ఉన్న ఎండ తీవ్రతలో సైతం సమ్మె కొనసాగించారు. ఇందులో భాగంగా ఒంటి కాలుపై నిల్చొని కాంట్రాక్టు అధ్యాపకులు నిరసన తెలిపారు.దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో గల వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న మాలాంటి కాంట్రాక్టు అధ్యాపకులను గతంలో రెగ్యులర్ చేయడం జరిగిందని,అంతే కాకుండా మరికొన్ని రాష్ట్రాలలో ప్రత్యేకమైన చట్టం ద్వారా రెగ్యులరైజ్ చేశారని తెలిపారు.అదే విధంగా మాకు కూడా న్యాయం జరగాలని కోరారు.

## రోడ్డు పార్కింగ్ నియమాలు పాటించకుండ ఆపిన లారిని డీ కొట్టిన ద్విచక్ర వాహనం



**అక్షర వేదం/భూపాలపల్లి :** వెలుగులోకి వచ్చిన విషయం కాటారం నుండి భూపాలపల్లి వెళ్లే జాతీయ రహదారి రోడ్ నెంబర్ 353 లో శుక్రవారం సాయంత్రం బల్ల సమ్మయ్య తండ్రి ముత్తిలింగం వయస్సు 55 గ్రామం నారాయణపూర్ మండలం వెంకటాపూర్,ములుగు జిల్లా అతడు రుద్రారం లో పెళ్ళికి వచ్చి మోటర్ సైకిల్ పై తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో మేడిపల్లి వద్ద ఎలాంటి ఇండికేషన్ లేకుండా అజాగ్రత్తగా TS 25 T7869 నెంబర్ గల లారీని రోడ్డు పై నిలుపగ లారిని బలంగా డీకొనగా తలకు చేతికి తీవ్ర గాయాలు అయినాయి వెంటనే అక్కడ ఉన్నవారు 108 కి ఫోన్ చేయగా 108 లో భూపాలపల్లి లోని ప్రధాన హాస్పిటల్ కి తీసుకెళ్లి ప్రధమ చికిత్స చేయించి సీరియస్ గా ఉండడం వలన హన్మకొండకు తరలించారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం – అవగాహన ర్యాలి

**● ప్రారంబించిన జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి.అన్నా ప్రసన్న కుమారి**



**అక్షర వేదం/పెద్దపల్లి:** శుక్రవారం పెద్దపల్లి జిల్లా యందు ప్రపంచ మలేరియా దినోత్సవములో బాగంగా మలేరియా అవగాహన ర్యాలీని నిర్వహించారు.ఈ ర్యాలీని డాక్టర్ జి.అన్నా ప్రసన్న కుమారి.జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి,పెద్దపల్లి ఈ కార్యక్రమమును ప్రారంభించారు.ఈ ర్యాలీ జిల్లా ఆసుపత్రి నుండి అయ్యప్ప టెంపుల్ కూడలిలో మానవహారం నిర్వహించి మలేరియా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి నినాదాలు చేయడం జరిగినది.ఈ సంధర్భంగా డాక్టర్ జి.అన్నా ప్రసన్న కుమారి,జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ 2030 వరకు మలేరియాను నిర్మూలించాలని ప్రభుత్వం లక్ష్యం,కాపున వివిధ ప్రభుత్వ శాఖలను,ప్రజలను భాగసౌమ్యం చేస్తూ వివిధ కార్యాక్రమముల ద్వారా ప్రజలలో మలేరియా వ్యాధిని ఆరికట్టుటకు,దోమల నిర్మూలనకు అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమమును ముందుకు తీసుకేళున్నామని అన్నారు.ఆరోగ్య సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది,గ్రామ పంచాయితి సిబ్బంది సమిష్టిగా ప్రజలు ప్రతి మంగళవారం,శుక్రవారం రోజులలో డ్రైడే పాటించునట్లు చేయాలి అని అన్నారు.దోమలు గుడ్లు పెట్టకుండ ఇంటి పరిసరాలలో నీరు నిల్వకుండా చూడాలని,నీటి పాత్రలు,ట్యాంక్ లను మూసి వుంచాలి అని అన్నారు.వ్యక్తిగతంగా కూడా దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పగిలిన డ్రమ్ములు,కొబ్బరి చిప్పలు,సీసాలు,కూలర్లలలో నీరు నిల్వ వున్న దోమలు గ్రుడ్లు పెట్టును.కావున వాటిని తోలగించాలని అన్నారు.చలితో కూడిన జ్వరము వచ్చిన యెడల దగ్గరలోనున్న ప్రభుత్వ ఆసుపత్రి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,సబ్ సెంటర్ లలో రక్త పరీక్ష చేయించుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమములో డాక్టర్ బి.శ్రీరాములు,ప్రోగ్రాం అధికారి,డాక్టర్ వి.వాణిశ్రీ,ప్రోగ్రాం అధికారి,డాక్టర్ కె.వి.సుధాకర్ రెడ్డి,ప్రోగ్రాం అధికారి,డాక్టర్ బి.కిరణ్ కుమార్,ప్రోగ్రాం అధికారి,కె. ఉమామహేశ్వర్,సి.హెచ్.ఓ.కె.రమేష్, డి.పి.ఎమ్.ఒ.టి. రాజేశం,యం.పి.హెచ్.ఇ.ఒ.పి రవీందర్,బి.అంజయ్య,సబ్ యూనిట్ అధికారులు, సి.హెచ్.శ్రీనివాస్,ఆరోగ్య పర్యవేక్షకులు, రాఘవాపూర్,రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య పర్యవేక్షకులు,యం.పి.హెచ్.ఎ (ఫిమేల్),(మేల్),ఆశ కార్యకర్తలు పాల్గోన్నారు.

## కేసీఆర్ పాలనను యావత్తూ తెలంగాణ ప్రజలు కోరుతున్నారు

**● రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**అక్షర వేదం/గోదావరిఖని: ఏప్రిల్ 25:** ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే 25 వసంతాల గులాబీ పండుగను విజయవంతం చేయాలని, రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 24ఏళ్ల బిఆర్ఎస్ పార్టీ ప్రస్థానాన్ని రజతోత్సవ సభలో చర్చించడం జరుగుతుందని కనీవినీ ఎరుగని రీతిలో పండగ వాతావరణంలో కుంభమేళా తరహాలో కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రామగుండం నియోజకవర్గం నుంచి ఐదు వేల మంది ఈ సభకు తరలి వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశానికి నెంబర్ వన్ గా నిలిచిందని ప్రతి ఇంటికి సంక్షేమం అందించిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. వృద్ధులకు 2000 పెన్షన్, కళ్యాణ లక్ష్మి, మిషన్ భగీరథ పథకం ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు కాలేశ్వరం ప్రాజెక్టు ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట వ్యవసాయ రంగాన్ని సస్యశామలం చేశారని, రైతులకు 24 గంటలు ఉచితంగా కరెంటు సాగునీరు అందించారన్నారు. పదేళ్ల ప్రగతి ప్రస్థానం వెనక్కి పోయిందని తెలంగాణ ప్రజలు దిగాలు పడుతున్నారని కెసిఆర్ మళ్లీ సీఎం కావాలని తెలంగాణ ప్రజలంతా కోరుతున్నట్టు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, గోపు అయిలయ్య యాదవ్, బోడ్డు రవీందర్ కుమ్మరి శ్రీనివాస్, కలవచర్ల కృష్ణవేణి, బొడ్డుపల్లి శ్రీనివాస్, జనగామ కవితా సరోజిని, చెలకల పెల్లి శ్రీనివాస్, అచ్చ వేణు, నూతి తిరుపతి, ఇరుగురాళ్ల శ్రావణ్, అ?వునూరి వెంకటేష్, జక్కుల తిరుపతి, తిమోతి, కిరణ్ జీ, బచ్చాల రాములు, కోడి రామకృష్ణ, కర్రీ ఓదేలు, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓసీపీలో నెలకొన్న సమస్యలపై డైరెక్టర్ ఫా మెమొరాండం అందజేసిన ఏఐటీయూసీ నాయకులు

**● సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చిన డైరెక్టర్**

**అక్షర వేదం/8 ఇంక్లైన్ కాలనీ:** ఓసీపీ 3,సీహెచ్పీ ను డైరెక్టర్ (ఫా) వెంకటేశ్వర్లు సందర్శించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు ఆరు డిమాండ్ లైన ఓసీపీ 3 మైన్, సీహెచ్పీ, డిపార్ట్ మెంట్ ఆఫీస్ లలో తగినన్ని కూలర్లు ఏర్పాటు చేయాలని,డిజిల్ బుజర్, వాటర్ స్ప్రింక్లర్స్,వాటర్ ట్యాంకర్లు నూతన వాహనాలను కొనుగోలు చేసి,డంప్ మెన్స్, ట్రీప్ మెన్స్ కు,పంప్ ఆపరేటర్స్ కు క్వారీ లో రెస్ట్ షెల్టర్లు ఏర్పాటు చేయడంతో పాటు,ఎక్కువ శాతం డంపర్ల లో ఏసీలు పని చేయడం లేదని, వాటిని వెంటనే తీసేసి కొత్త ఏసీలు ఏర్పాటు చేయాలని,సీహెచ్పీలో ఫైర్ కోల్ తో కార్మికులు చాలా ఇబ్బంది గురవు తున్న నేపథ్యంలో ఫైర్ కోల్ ను పూర్తిగా తగ్గించి దుమ్మును నిర్మూలించడం, డంపర్లకు, షావెల్స్ లాంటి భారీ వాహనాలకు రిపేర్ లకు అవసరమయ్యే మెటీరియల్ని తెప్పించాలనే డిమాండ్లతో డైరెక్టర్ కు మెమోరాండం అందించారు.దీనిపై స్పందించిన డైరెక్టర్ సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్, కేంద్ర కార్యదర్శి కందుకూరి రాజారత్నం, ఆర్జీ–2 బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్, వైస్ ప్రెసిడెంట్ అన్నారావు, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గంధం సాంబశివరావు,అవుల రవి కుమార్, ఓసీ–3 పిట్ ఫిట్ సెక్రటరీలు మోటపలుకుల మహేందర్, సెగ్గం శంకర్లి,తదితరులు పాల్గొన్నారు.



## ఆర్జీ1 జిఎం ఆఫీస్ ఎదుట టిబిజికెఎస్ ధర్నా

**● సింగరేణిలో ప్రైవేటీకరణను నిలిపివేయాలి: మిర్యాల రాజిరెడ్డి**



**అక్షరవేదం/గోదావరిఖని: ఏప్రిల్ 25:** తెలంగాణలో సింగరేణి సంస్థకే కొత్త బొగ్గు గనుల కేటాయింపు, ఉపయోగకరమైన విద్య,అధునాతన వైద్యం, రక్షిత మంచినీటి సరఫరా అందించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సింగరేణి వ్యాప్తంగా జరిగిన నిరసనలో భాగంగా ఆర్జీ1 జిఎం కార్యాలయం ముందు పెద్ద ఎత్తున టీబీజీకేఎస్ శ్రేణులు ధర్నా చేపట్టారు. ముఖ్యఅతిథిగా టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ గుండెకాయగా నిలుస్తున్నటువంటి సింగరేణి సంస్థను కాపాడుకోవడం, కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పనిచేస్తున్నదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన ప్రభుత్వ రంగ సంస్థల ఉనికికే పెను ప్రమాదం ఏర్పడింది. సంస్థలో పర్మినెంట్ ఉద్యోగుల సంఖ్య రోజురోజుకు తగ్గిపోతున్నది. కాంట్రాక్టు కార్మికుల సంఖ్య పెరిగిపోతున్నది. ఇది ప్రజల జీవన విధానంలో అనేక ఒడిదుడుగులను సృష్టిస్తుంది. ఆర్థికంగా కార్మికులను తీవ్రంగా దెబ్బతిస్తుంది. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడి ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించాలని టీ.బీ.జీ.కే.ఎస్. పలు విధాలుగా పోరాడుతున్నదన్నారు. తెలంగాణ ప్రజలకు జీవనాధారంగా సింగరేణి సంస్థ నిలిచింది. 136 ఏళ్లుగా లక్షలాది కుటుంబాలకు అన్నం పెట్టే కన్నతల్లిగా విరాజిల్లుతున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దివాలాకోరు విధానాల వలన సంస్థ ప్రశ్నార్థకంగా మారింది. సింగరేణి కార్మికులు తమ భద్రత మరియు సంస్థ నిబంధనలు, నియమాలు పాటిస్తూ, యాజమాన్యం నిర్ణయించిన లక్ష్యాలను సాధిస్తున్నారు. వేల కోట్ల రూపాయల లాభాలను సంపాదించి దేశ ప్రగతికి దోహదపడుతున్నారు. సింగరేణి కార్మికులు వారి కుటుంబాలు మాత్రం అసౌకర్యాల మధ్య జీవిస్తున్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రభుత్వ రంగ పరిశ్రమ రక్షణకు, ప్రజల మెరుగైన జీవన విధానం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉంది. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు, సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావడానికి పలు డిమాండ్స్ చేస్తుమన్నారు. తెలంగాణ ప్రాంతంలోని బొగ్గు గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలి. సింగరేణి సంస్థ ఉనికికే పెను ప్రమాదంగా మారిన బొగ్గు గనుల వేలం పాటలో పాల్గొనవద్దు. సింగరేణిలో అమలవుతున్న మెడికల్ రిఫరల్ విధానాన్ని సమీక్షించాలి. కార్మికులకు అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డు ఇవ్వాలి. రామగుండం, బెల్లంపల్లి, కొత్తగూడెం రీజియన్ లోని కార్మిక కుటుంబాల అవసరాలకు తగినట్టు రక్షిత మంచినీటిని సరఫరా చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు బొగ్గు కొనుగోలు ద్వారా, థర్మల్ విద్యుత్తు వినియోగించుకోవడం ద్వారా, సోలార్ విద్యుత్తు వాడుకోవడం ద్వారా చెల్లించవలసిన బకాయిల వివరాలను తెలియ పరుస్తూ అట్టి బకాయిలను వెంటనే చెల్లించాలి.ఈ ధర్నా లో మాదాసు రామ్మూర్తి, నూనె కొమరయ్య, పర్లపల్లి రవి, వడ్డేపల్లి శంకర్, చెరుకు ప్రభాకర్ రెడ్డి, పింగిలి సంపత్ రెడ్డి, వెంకటేష్, చెల్పూరి సతీష్, మొదుంపల్లి రాజేషం.ఐ సత్యం. బేతి చంద్ర య్య, పాషం శ్రీనివాస్ రెడ్డి, చెల్కలపల్లి శ్రీనివాస్, రమేష్ , దూట శేషగిరి,వాసర్ల జోసెఫ్, జనగామ మల్లేష్, ఉప్పులేటి తిరుపతి, మీస రాజు, దాసరి మల్లేష్, బొగ్గుల సాయి, అప్సర్ పాష, సాయి చరణ్, వెంకటేష్, దాసరి శ్రీనివాస్, బొడ్డు రమేష్, అబ్దుల్ గని, వెంకట్ రెడ్డి, నరేష్ పటేల్, భాస్కర్, దేవేందర్, శషాంక్. పర్లపల్లి అభిషేక్, మార్క వెంకటస్వామి, ఆర్జీ1,2,3 ఏరియా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేడే విజయవంతం చేయండి: టిఎస్‌యుఎస్

**● నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై**

**20న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి**



**అక్షర వేదం/గోదావరిఖని: ఏప్రిల్ 25:** తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షులు కామెర గట్టయ్య, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి మాట్లాడారు.సింగరేణిలో కార్మిక హక్కులు కాపాడడంలో గుర్తింపు, ప్రాథమిక సంఘాల విఫలమయ్యాయని ఆరోపించారు. ఎన్నికలలో ఇచ్చిన పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ రద్దు మారుపేర్ల సమస్య పరిష్కారం సొంత ఇంటి కల నెరవేర్చడంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు విఫలమయ్యాయని అన్నారు ప్రైవేటీకరణకు ఎర్రజెండా సంఘం రాష్ట్ర పార్టీ సంఘం సహకరిస్తున్నారని, కార్మికులు పని స్థలాలలో రక్షణ లేకుండా, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సింగరేణి ని ప్రైవేటుపరం చేసే కుట్రలను తిప్పికొట్టాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్ లో ఆపాలని ముగ్గు బ్లాక్ లను సింగరేణి కేటాయించాలని నాలుగు లేబర్ కోర్టులో రద్దు చేసేంతవరకు జరిగే ఏ పోరాటానికైనా తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం మద్దతు తెలుపుతుందని అన్నారు. అన్ని కార్మిక సంఘాలతో కలుపుకొని మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటామని కార్మికులు పూర్తి మద్దతు తెలిపి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీరటి శంకర్, జె వి రాజు, సమ్ము రాజయ్య, ప్రసాద్ రెడ్డి, పోగుల శేఖర్, బీరయ్య, వెంకటేశం, వేణు, నరేష్, లక్ష్మీనారాయణ, రాజమౌళి, రాజ్ కుమార్, షారూక్ పాల్గొన్నారు.

## భారత్ సమ్మిట్‌లో ముఖ్యమైన పాత్రలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ...



**అక్షర వేదం/పెద్దపెల్లి: రామగుండం:ఏప్రిల్ 25:** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ లో ముఖ్యమైన పాత్రతో పాల్గొన్నారు. ఈ సమ్మిట్‌లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎంపీ సామల కిరణ్ , ఎమ్మెల్సీ వెంకట్ కూడా పాల్గొన్నారు. ఎంపీ గడ్డం వంశీ సమ్మిట్ ఉద్దేశ్యాలను వివరిస్తూ, శాంతి, అహింస, ఆర్థిక సమానత్వం వంటి అంశాలపై చర్చలు జరిగే కీలక వేదికగా ఇది నిలుస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలపై ఆధారపడి ఈ సమ్మిట్ నిర్వహించ బడుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 100 దేశాలకు చెందిన 450 మంది ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరవుతుండటం గర్వకారణమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇలాంటి గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించడం ఒక గొప్ప గౌరవమని ఎంపీ వ్యాఖ్యానించారు. తెలంగాణ పేరు ప్రపంచ మ్యాప్లో నిలిపే ఈ కార్యక్రమంలో ఎం పి విశేష ఆసక్తితో పాల్గొన్నారు. విదేశీ ప్రతినిధులతో సమావేశమై అభిప్రాయాలు పంచుకున్నారు. ఎంపీ ఈ సమ్మిట్ వల్ల యువతకు ఆత్మవిశ్వాసం పెరిగి, అవకాశాలు విస్తరిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వచ్చే ఏడాది లోపు సింగరేణి కార్మికులకు పెర్క్స్ మీద ఇన్ కమ్ టాక్స్ మాఫీ.....

**● సింగరేణి భవిష్యత్ పరిరక్షణ , కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్టియుసి ఎల్లపుడు పోరాటం చేస్తుంది ● ఓసీ-2 గెట్ మీటింగ్ లో కాంట్రాక్టు ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్.....**



అక్షర వేదం/రామగిరి, రామగుండం:ఏప్రిల్ 25: శుక్రవారం ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ ,ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, ఇతర నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని దాని వల్ల వేల కుటుంబాల భవిష్యత్ ప్రమాదంలో పడే అవకాశం ఉందని, దాన్ని కాపాడుకునే బాధ్యత కార్మికులందరి మీద ఉందన్నారు. 2015 లో అప్పుడు ఉన్న బిఆర్ఎస్, మోదీ తెచ్చిన బిల్లు ఎం ఎం డి ఆర్ అక్ట్ కి మద్దతు తెలిపి ఇప్పుడు బొగ్గు గనుల ఆక్షన్ లో పాల్గొనకుండా, సింగరేణి కి బొగ్గు గనులు రాకుండా కెసిఆర్ బినామీలకు ఇచ్చి సంస్థ నష్ట పోవడానికి ముఖ్య కారకులని, వాళ్లకు పోయిన ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పిన సిగ్గు లేకుండా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని, మొన్న కవిత గోదావరిఖని లో మాట్లాడుతూ, సింగరేణి లో కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చింది బోనస్ కాదు బోగస్ అనటం సిగ్గుచేటని వాళ్ల నాన్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా సింగరేణి లో కాంట్రాక్టు కార్మికులు లేరని అంటే, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాకా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రి శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల కృషి ఫలితంగా, సింగరేణి లో ఉన్న 25 వేల కాంట్రాక్టు కార్మికులకు దేశంలో ఎక్కడ లేని విధంగా 5000 రూపాయల లాభాల వాటా ఇచ్చామని, అలాగే పెండింగ్ లో ఉన్న అనేక సమస్యలు పరిష్కరిస్తామని గత వారం సింగరేణి, కార్మికుల భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇందన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ని కలిసి కేంద్రం నిర్వహించే బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తామని, గతంలో సింగరేణి బిఐఎఫ్ఆర్ వెళ్ళినపుడు 462 కోట్ల పెట్టుబడి పెట్టించిన ఘనత మాకుందని, అప్పుడైనా, ఇప్పుడైనా,ఎప్పుడైనా సింగరేణి సంస్థ, ఐఎన్టియుసి కార్మికుల సంక్షేమం కేవలం వల్లే సాధ్యం అవుతుంది అన్నారు,అంతే కాకుండా సింగరేణి కార్మికుల సొంతింటి కల , పార్క్స్ మీద ఐటీ మాఫీ , మారుపేర్ల మార్పు, మెడికల్ బోర్డు సమస్యలు , డంపర్ ఆపరేటర్ల డీ టు సి ప్రమోషన్స్ వంటి అనేక అంశాలను ప్రభుత్వం తో చర్చిస్తున్నట్టు వాటి సాధన కోసం కృషి చేస్తాం అని అన్నారు. అంతే కాకుండా సింగరేణి కేవలం బొగ్గు ఉత్పత్తి ఏ కాకుండా మెటల్ మైనింగ్, సౌర విద్యుత్తు, విండ్ పవర్ వంటి విద్యుత్ ఉత్పత్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి,జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షులు దాస్, సెక్రటరీలు గడ్డం తిరుపతి, ఉయ్యాల కుమార స్వామి, రామారావు, పిట్ కార్యదర్శి మనోహర్, మహిళా విభాగం నాయకురాలు తిలక్ ప్రియ, చందన, ప్రత్యూష, శాంతి ప్రియ , కాంట్రాక్టు కార్మికుల నాయకులు ఉడుత శంకర్, కిరణ్ రెడ్డి , రాజేందర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రతి శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు



అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్ 25: శ్రీ గిరి గుట్ట దుర్గాదేవి దేవాలయం మైతాపూర్ లో శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గాదేవి అమ్మవారి దర్శనాన్ని చేసుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఉదయం ఆరు గంటల నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతున్నది అని అన్నారు అలాగే అమ్మవారికి నైవేద్యం తెచ్చే భక్తులు ఒకరోజు ముందు అలాగే ప్రతి పౌర్ణమి రోజు 108 కలుషాలు తో అమ్మవారికి అభిషేకం నివసించడం జరుగుతుందని ఈ అభిషేకానికి ఉపయోగించి రాగి చెంబులు ఎవరైనా దాతలు ఇవ్వాలనుకుంటే ఇత్తడి రాగి చెంబు తీసుకువచ్చి దేవాలయంలో అందజేస్తే చేయాల్సిందిగా కోరారు. ఈ ఈ రాగి చెంబుతో ప్రతి పౌర్ణమి అమ్మవారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఇంకా ఎవరైనా భక్తులు అమ్మవారి సేవలో పాల్గొనాలనుకుంటే అలాగే అమ్మవారి ఆలయ అభివృద్ధికి సహకరించే వాళ్ళు ఉంటే ఆలయ కమిటీ నెంబర్లను కలిసి ఆలయ అభివృద్ధికి సహకరించగలరని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కాసునూరి జగదీశ్వర్ ఆలయ చైర్మన్ భూష గంగ మల్లయ్య కోశాధికారి రాజు కార్యదర్శి అమర్ సలహాదారుడు డాక్టర్ లింగారెడ్డి మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్‌ను అన్ని విధాలా అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నాం: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



అక్షర వేదం/మహబూబ్నగర్: మహబూబ్ నగర్ ను అన్ని విధాలా అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నగర పాలక పరిధి లోని వార్డు నెంబర్లు 35 , 36 , 45 , 46 , 48, 49 వార్డుల్లో మొత్తం ఆరు వార్డు లలో 2 కోట్ల 80 లక్షల రూపాయల తో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణపు పనుల కోసం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో 200 కోట్ల రూపాయలతో మహబూబ్ నగర్ పట్టణం లో సిసి రోడ్లు, డ్రైన్ లు కోసం ఖర్చు చేశామని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో ఇంకా వందల కోట్ల రూపాయలు ప్రభుత్వం నుంచి తెచ్చి మహబూబ్ నగర్ ను అభివృద్ధి చేస్తాం అని ఆయన స్పష్టం చేశారు అర్బన్ ఛాలెంజ్ మిషన్ కింది 400 కోట్ల రూపాయల పనులకు ప్రణాళికలు సిద్ధం చేసి పంపించడం జరిగింది ఆయన తెలిపారు. అలాగే అమృత్ పథకం ద్వారా 260 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, డిస్ట్రిక్ట్ నాలెడ్జ్ హబ్ ను 27 కోట్ల తో మొదలు పెట్టుకోబోతున్నాం అని ఆయన చెప్పారు.మహబూబ్ నగర్ కార్పొరేషన్ ను అన్ని విధాలా అభివృద్ధి చేయుటకు నిరంతరం శ్రమిస్తున్నామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ మాజీ మున్సిపల్,వైస్ చైర్మన్ షబ్బర్ అహ్మద్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, సిజె బెనహర్, మున్సిపాలిటీ కమీషనర్ మహేష్ ,ఎం.ఈ. సందీప్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు,చిన్న ఖాజా పాషా షౌకత్ అలీ ,ఉమర్ లక్ష్మణ్ నాయక్ అంజాద్, రాషెద్ ఖాన్ హన్మంతు, నాయకులు ఫక్రూ ,ముకుందం రమేష్ ,అర్షద్ అలీ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలని ప్రారంభించిన గండ్ర సత్యనారాయణ రావు



అక్షర వేదం/రేగొండ : గోరి కొత్తపల్లి మండలాల్లోని రూపురెడ్డిపల్లి,దామరంచపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావురైతులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాలు, తరుగు పేరిట రైతులకు ఇబ్బందులు కలిగించకూడదని స్పష్టం చేశారు. ప్రతి బస్తా 40 కిలోల ధాన్యానికి గరిష్టంగా 650 గ్రాముల బస్తా తూకమే అనుమతించబడుతుందని, దీనికన్నా అధికంగా తీసుకుంటే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అలాగే, సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ చెల్లించనున్నట్లు తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వ విధానాలను సమర్థంగా అమలు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో శ్రీనివాస రామానుజ పూర్వ విద్యార్థుల విజయకేతనం







హనుమకొండ, ఏప్రిల్ 24(అక్షర వేదం): ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో హనుమకొండ పట్టణంలోని శ్రీ రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్ కు చెందిన పూర్వ విద్యార్థులు విజయకేతనం ఎగరవేసి సత్తా చాటారు. ఇందులో సూరం నవనీత్ (బైపీసీ)లో 440 గాను 436 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించారు. ద్వితీయ సంవత్సరానికి చెందిన ఏ వైష్ణవి 990 మార్కులు, మనస్వి 980 మార్కులు, టీ విజయ్ 977 మార్కులు, వసంత్ రెడ్డి 974 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. దీనికి కారణం పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు, మేనేజ్మెంట్ అందించిన మార్గ నిర్దేశంతో ఈరోజు ఉత్తమ ఫలితాలు సాధించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ ముచ్చ రాజిరెడ్డి, పాఠశాల కరెస్పాండెంట్ అరుణ-రాజిరెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్ డైరెక్టర్ ముచ్చ రాజిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని, అనుకున్నా లక్ష్యం వైపు ముందుకు సాగి, ఉన్నత శిఖరాలు అధిరోహించి, దేశానికి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు.

# వరంగల్‌లో జరిగే బిఅర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభను విజయవంతం చేయండి..

**● మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న**



అక్షర వేదం/అయిజ: మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాల నరసింహులు.మాజీ కౌన్సిలర్ సీఎం సురేష్.జోగుళాంబ గద్వాల జిల్లా.. అయిజ మున్సిపాలిటీ భరత్ నగర్ లోబిఆర్ఎస్ పార్టీ ఏప్రిల్ 27వ తేదీన చలో వరంగల్ రజతోత్సవ వేడుకలలో సందర్భంగా నేడు భరత్ నగర్ లో మాజీ కౌన్సిలర్ సీఎం సురేష్ గృహం దగ్గర వాల్ పోస్టర్ ను ఆవిష్కరించండం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ పుట్టి 25 ఏళ్ల కావస్తున్న సందర్భంలో వరంగల్లో జరిగే రజతోత్సవ సభను యావత్తు దేశమే ఎదురుచూస్తున్న సందర్భంగా మనం ప్రతి ఒక్కరు కూడా ప్రతిరోజు ఊరువాడలో పదేళ్ల కాలంలో జరిగిన సంక్షేమ పథకాలను అభివృద్ధిని ఇంటింటికి వివరించే కార్యక్రమాన్ని తీసుకోని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో , మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, మాజీ వైస్ చైర్మన్ మాల నరసింహులు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉగ్ర దాడులను నిరసిస్తూ క్రొవొత్తుల నిరసన ర్యాలీ



అక్షర వేదం/జోగులంబ గద్వాల్: ర్యాలీలో పాల్గొని సంతాపం వ్యక్తం చేసిన.జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్.కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడులను నిరసిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఏఐసిసి, టిపిసిసి పిలుపు మేరకు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ.మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం క్రొవొత్తులతో నిరసన వ్యక్తం చేశారు.పాత బస్టాండు నుండి క్రిష్ణవేణి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ కాశ్మీర్ లోని పహల్గంలో ఉగ్రవాదులు పర్యాటకులను 27 మందిని పొట్టన పెట్టుకున్న ఘటనను నిరసిస్తూ,కాశ్మీర్ ఘటనను ముక్తకంఠంతో ఖండించారు.ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,డిటిడిసి నర్సింహులు, శ్రీనివాస్ గౌడ్,భాస్కర్ యాదవ్,పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,డి.అర్.శ్రీధర్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,పులిపాటి వెంకటేష్,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,పాతపాలెం ఆనంద్ గౌడ్,సురేష్,జమ్మిచేడు ఆనంద్,టిఎన్ఆర్ జగదీష్, వెంకటస్వామి ఆచారీ,మహేష్, కౌసర్ బేగ్, సామి,మ్యడం రామకృష్ణ తిమోతి నాగరాజు,కృష్ణయ్య గౌడ్,బంగీ నవీన్,నారాయణ, రాజారెడ్డి,సతీష్,దడవాయి నర్సింహులు,మద్దిలేట్టి, కృష్ణయ్య యాదవ్,రాముడు,భాస్కర్, కీఫాయిత్,మనోజ్,హాఫీజ్ కౌసర్ బేగ్ తదితరులు ఉన్నారు



# రేగొండ మండలం రైతు వేదికలో భూ భారతి అవగాహన సదస్సు

అక్షర వేదం/రేగొండ : మండలం రైతు వేదికలో జరిగిన భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, మండల ప్రత్యేక అధికారి సునీల్, తహసీల్దార్ శ్వేతా, ఎంపిడిఓ వెంకటేశ్వర రావు, మార్కెట్ కమిటి చైర్మన్ మిష్టన్న, సింగిల్ విండో చైర్మన్ ఇజ్జన రావు తదితరులు.

# భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం



అక్షర వేదం/భూపాలపల్లి : గోరి కొత్తపల్లి మండలం, చిన్న కోడెపాకలో నిర్వహించిన భూ భారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2025 అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణ నమూనాలను పరిశీలన



అక్షర వేదం/రేగొండ : మండలం ఎంపిడిఓ కార్యాలయంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇంటిని పరిశీలన చేస్తున్న, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సందర్భంగా నిర్మాణ నాణ్యతను పర్యవేక్షించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల నివాస అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇండ్లు లేని నిరుపేదలకు ఇస్తున్న ఇందిరమ్మఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా కొనసాగిస్తున్నదని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన గృహాలందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింగంపల్లికి ఊర్లోకి బస్సు రావాలని వినతిపత్రం

అక్షర వేదం/మహా ముత్తారం : మండలం మారుమూల గ్రామం సింగంపల్లి కీ బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, మెయిన్ రోడ్డు నిమ్మగూడెం 15 కిలోమీటర్లు రావలిసిన పరిస్థితి ఉంది ఈ పరిస్థితి లో ప్రవేటు వాహనాలు ఆశ్రయ్యించాల్సి వస్తుంది మండల కేంద్రానికి రావడానికి అనేక ఇబ్బందులు అవుతున్నాయని పరిస్థితి గ్రహించి అధికారులు సింగంపల్లి కీ బస్సు సౌకర్యం కల్పించాలని ఈ రోజు భూపాలపల్లి బస్సు డిపో మేనేజర్ కి, వినతి పత్రం ఇవ్వడం జరిగింది అధికారులు ప్రజాప్రతినిధులు చోరువ చూపి మాకు బస్సు వచ్చేలా చేయాలని కోరారు,పాల్గొన్నకాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షులు ధర్మంసొజు సుజాత, ఆధ్వర్యంలో గ్రామకమిటీ అధ్యక్షులు బంధం సారక్క, గ్రామకమిటీ కురుసం తిరుపతి, గ్రామయూత్ అధ్యక్షులు బక్కతట్ల నగేష్, జాగిరి రాజయ్య, బంధం తులసి సాగర్, బంధం సుగుణ, కల్లురీ నాగమణి, బంధం లక్ష్మి, తీర్వానాపెళ్ళి సునిత, కోరగాట్టి భాస్కర్, పాగె లక్ష్మి ,ముకోలోత్ శ్రీనివాస, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ఉన్నది ప్రజల సంక్షేమం కోసమే ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**అక్షర వేదం/మహబూబ్నగర్:** ప్రభుత్వం ఉన్నది ప్రజల సంక్షేమం కోసమే అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని మాచన్ పల్లి గ్రామంలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సు కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణలో పలు రకాల భూ సమస్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, ఈ క్రమంలో రానున్న రోజుల్లో అనేక భూ సమస్యలకు భూ భారతి వలన పరిష్కారం లభించనుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి చట్టం, భూముల సమస్యలను సత్వర పరిష్కారానికి ఒక మంచి అవకాశమని ఆయన తెలిపారు.ఏప్రిల్ 17 నుంచి ఈ చట్టాన్ని పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ చట్టం ద్వారా, భూ సంబంధిత వివాదాలను త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భూ సమస్యలు తలెత్తకుండా, కుటుంబ తగాదాలు లేకుండా భూ భారతి చట్టం రైతుకు అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.గతంలో ఉన్న ధరణి వల్ల అన్నదమ్ముల మధ్యన సైతం పొరపొచ్చాలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. ధోరణి వల్ల చిన్న చిన్న పొరపాట్లకు సైతం ఎందరో రైతులు నష్టపోయారని ఆయన అన్నారు. ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసమే పనిచేస్తుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం తెచ్చిందని, అందులో భాగంగానే గృహ జ్యోతి, రైతు రుణమాఫీ రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందిస్తూ వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ మండలంలో 900 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి అని, అని పూర్తి కాగానే త్వరలో మరికొందరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఆయన చెప్పారు.ప్రతి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇండ్లు మన నియోజకవర్గానికి వస్తాయని ఆయన గుర్తు చేశారు.జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, అదనపు జిల్లా కలెక్టర్ మోహన్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, సిజే బెనహర్ , తహసీల్దార్ సుందర్ రావు, ఎంపిడిఓ కరుణశ్రీ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ యాదవ్, గోవింద్ యాదవ్ మాల శేఖర్ హరికృష్ణ, భరత్ కుమార్, వేంకటేశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి వై ఆంజనేయులు వై మొగులయ్య, వడ్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీఎన్జీఓ అసోసియేట్ అధ్యక్షుడు కెఆర్.రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు



**హైదరాబాద్, ఏప్రిల్ 25 (అక్షర వేదం) :** టీఎన్జీఓ అసోసియేట్ అధ్యక్షుడు కెఆర్.రాజ్ కుమార్ జన్మదిన వేడుకలను శుక్రవారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. టీఎన్ జివోస్ యూనియన్ హైదరాబాద్ అధ్యక్షుడు విక్రమ్, కార్యదర్శి కురడి శ్రీనివాస్, కార్యనిర్వాహకులు టీఎన్ జివోస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ అధ్యక్షుడు కెఆర్.రాజ్ కుమార్ కేక్ కట్ కార్యక్రమాన్ని టీఎన్ జివోస్ యూనియన్ హైదరాబాద్ భవన్ లో నిర్వహించారు. ముఖ్య అతిథి టీఎన్ జివోస్ యూనియన్ సెంట్రల్ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం.హుస్సేని ముజీబ్ గౌరవ అతిథి టీఎన్ జివోస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, టీఎన్ జివోస్ యూనియన్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎస్.విక్రమ్ కుమార్, సెక్రటరీ కురాడి శ్రీనివాస్ కేక్ కట్ చేసిన టీఎన్ జివోస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ ప్రెసిడెంట్ కెఆర్.రాజ్‌కుమార్, టీఎన్ జివోస్ యూనియన్ హైదరాబాద్ ముఖీద్ అఫ్రో వహీద్, ఎగ్జిక్యూటివ్, టీఎన్ జివోస్ యూనియన్ స్కూల్ ఈడియన్ డిపార్ట్‌మెంట్ సెంట్రల్ ఫోరమ్ కార్యదర్శి ఫక్రుద్దీన్, ఫక్రుద్దీన్, వై.సుదర్శన్, ఆర్గనైజేషన్, సీసీ శివ, ఈసీ సభ్యుడు ప్రశాంత్, ఉస్మాన్ భాయ్, రామకృష్ణారెడ్డి, ఆదిత్య, మహ్మద్, డెంటల్ హరీష్, సీటీవో సుదర్శన్, లైబ్రరీ మహేందర్, ఇతి సత్యనార్య, వ్యాయామ శ్రీకృష్ణ, ఎంఎన్‌జే క్యాన్సర్ శేఖర్, స్కూల్ ఎడిఎన్ డిపార్ట్‌మెంట్ ఎన్.వి.పవన్, పరమేష్, దామోదర్, రియాజ్, మధు, పురుషోత్తం పాల్గొన్నారు.

# పహాల్గం పర్యాటకులపై ఉగ్రదాడిని నిరసిస్తూ వేముల గ్రామంలో క్యాండిల్ ప్రదర్శన

**అక్షర వేదం/మిడ్జిల్:** మిడ్జిల్ మండలం వేముల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గ్రామస్తులు సమక్షంలో పహాల్గంలో పర్యాటకులపై ఉగ్రదాడిని నిరసిస్తూ నిందితులను కఠినంగా శిక్షించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని గ్రామస్తులు కోరినారు. ఈ ఘటనలో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సిమ్లా ఒప్పందాన్ని రద్దు చేసిన పాకిస్తాన్ యుద్ధానికి తెరలిపిందా పాకిస్తాన్ కు భారత్ ను ఎదుర్కొనే దమ్ముందా భారత్ మిలటరీ సామర్థ్యాలు 2627 ట్యాంకులు కంటే ఎక్కువే ఉన్నాయి. వీటిని టీ 90 భీష్మ అర్జున్ అని పిలుస్తారు. భారత్ సైన్యానికి నేలలో గాని గాలిలో గాని నీటిలో గాని దాడులు చేయగల సామర్థ్యాలు అత్యాధునిక యుద్ధ సామాగ్రి ఉంది. అగ్ని సిరీస్ న్యూక్లియర్ వె పన్లు మిరేజ్ ఫైటర్ జెట్లు న్యూక్లియర్ సబ్ మెరైన్లు ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ఉంది. పాకిస్తాన్ అణు బాంబులు 170 ఉంటే భారతదేశం అణు బాంబులు 180 ఉన్నాయి. శత్రువుల దాడిని తిప్పి కొట్టేందుకు S400 అందుబాటులో ఉంది. రక్షణ సామర్థ్యంలో భారత్ 12 స్థానంలో ఉండగా పాకిస్తాన్ 4వ స్థానంలో ఉంది. ఉగ్రవాదులు ఊహించ లేనంత శిక్ష విధిస్తామని దాని వెనుక ఉన్న వారికి సమాధానం చెబుతామని ప్రభుత్వం చెబుతోంది.



# వనపర్తి పట్టణం లో పారిశుధ్యంపై దృష్టి సాగించిన స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్





**అక్షరవేదం/వనపర్తి:** కొందరి అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఫోన్ చేసిన స్పందించని వనపర్తి మున్సిపల్ డీఈ వనపర్తి నియోజకవర్గ కంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ పట్టణ పారిశుధ్యం పై సాగించారు. ఈ సందర్భంగా వారు పలు వార్డుల్లో సందర్శించి వార్డు శుభ్రత మరియు సమస్యలపై జవాన్లను అడిగి తెలుసుకున్నారు. వనపర్తి మున్సిపల్ కార్మికులు కనీస సేఫ్టీ ప్రికాషన్స్ ఎందుకు పాటించట్లేదని అడిగి తెలుసుకున్నారు.మున్సిపల్ కార్మికులకు అధికారులు తక్షణమే హ్యాండ్ బ్లౌజులు షూ కార్మిక జాకెట్స్, సేఫ్టీ వస్తువులు అందజేయాలని గతంలో సబ్బులు లోనే వంటి పదార్థాలను కార్మికులకు అందజేసేవారని తెలుపుతూ ఇప్పుడు అవి రావడం లేదని తెలిపారు.పలు వార్డులో జవాన్ల నిర్లక్ష్యం వల్ల ఇక్కడ చెత్త అక్కడనే ఉండిపోతుందని వనపర్తి పట్టణంలో ప్లాస్టిక్ వరకు అధికమైనట్లు తెలుస్తుంది మళ్లీ ప్లాస్టిక్ కవర్లు కాల్చడం ద్వారా వాయు కాలుష్యం ఏర్పడుతుంది.ప్లాస్టిక్ వాడకం నియంత్రణ దిశగా అధికారుల చర్యలు చేపట్టాలనీ కోరారు 24 వార్డు బండార్ బావి స్కూల్ వద్ద విద్యుత్ తీగల కు అంతరాయం కలగడంతో రోడ్డు కాంట్రాక్టర్లు చెట్లు తొలగించినట్లు తెలుస్తుంది.కొట్టేసిన చెట్లు ఎవరు పట్టించుకోకుండా అలాగే పడివేశారు.వాటిని తొలగించే బాధ్యత ఎవరిది? పబ్లిక్ టాక్స్ పేయర్స్ అనే సంగతి అధికారులు గుర్తుంచుకోవాలి. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలనీ కోరారు.వనపర్తి పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో చెత్త సేకరణ ఇబ్బందిగా మారినట్లు తెలుస్తుంది. అలాంటి ప్రాంతాల్లో చెత్తకుండీలను ఏర్పాటు చేసినట్లయితే కొద్దివరకు కార్మికులకు వెసులుబాటుగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు జవాన్లను ప్రజల సమస్య పై తక్షణమే స్పందిస్తున్న 1వార్డు శివను అభినందించారు.

# సేవా దృక్పథంతో యువత రాజకీయాల్లోకి రావాలి: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్






**అక్షరవేదం/గోదావరిఖని: ఏప్రిల్ 25:** హైదరాబాద్ లోని హెచ్ఐసిసి లో శుక్రవారం జరిగిన భారత్ సమ్మిట్ – 2025 సదస్సులో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకుర్‌పాల్గొన్నారు. ఈ సమ్మిట్ లో భాగంగా నిర్వహించిన "భవిష్యత్ రాజకీయాల్లో యువత" అనే అంశంపై జరిగిన డెలిగేట్స్ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. యువత భవిష్యత్ రాజకీయాల్లో తీసుకోబోయే పాత్ర, వారి ఆశయాలు, నాయకత్వంలో వారి పాత్రపై తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు. "యువత దేశ భవిష్యత్తుకు కేవలం ఓటర్లుగా కాకుండా, శక్తివంతమైన నాయకులుగా ఎదగాలి అన్నారు. పారదర్శకత, సేవా దృక్పథం, నైతిక విలువలు ఆధారంగా రాజకీయాల్లోకి ప్రవేశించాల్సిన అవసరం" ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి యువ నాయకులు, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

# యువకులు విద్యార్థులు రామాదండూలా కధలాలే: బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి ముస్కె రాము



**అక్షర వేద /నడికుడ పరకాల :** వరంగల్ లో జరిగే బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమాన్ని కెసిఆర్ పిడికెడు మందితో ప్రారంభించి ఉద్యమంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ అని , సాధించిన తెలంగాణ ను 10 సంవత్సరాలు దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా తీర్చిదిద్దిన చరిత్ర కెసిఆర్ దే, ఈనెల 27 వ తేదీన సభని విజయవంతం చేయండని గత పది సంవత్సరాల కాలంలో కెసిఆర్ నాయకత్వంలో చేసిన అభివృద్ధిని రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు కాలం అని , పార్టీ పుట్టి 25 ఏళ్ళు సందర్భంగా వరంగల్ లో జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయండి. పదేళ్ల కాలంలో సంక్షేమ పథకాలను అభివృద్ధిని ఇంటింటికి వివరించే కార్యక్రమాన్ని తీసుకొని విజయవంతం చేయాలని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో యువకులకు,విద్యార్థులకు అనేక రకాలైన సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి తోడ్పాటు చేశారన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో విద్యార్థుల కోసం విదేశీ విద్య కోసం ఓవర్సీస్ స్కాలర్షిప్, సుమారుగా 900 కు పైగా గురుకులాల ఏర్పాటు, మోడల్ స్కూల్లను ఏర్పాటు చేయడం హాస్టల్ విద్యార్థులకు మౌలిక సదుపాయాలతో పాటు రుచికరమైన సన్న బియ్యంతో భోజనం ఏర్పాటు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం స్టడీ సర్కిలను ఏర్పాటు చేయడం, గురుకులాల్లో చదివే విద్యార్థుల కోసం ప్రత్యేకమైన దుస్తులు దుప్పట్ల తో పాటు మంచి వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా నిరుద్యోగ యువత కోసం అనేక రకాలైన పరిశ్రమలను తీసుకువచ్చి వారి జీవనోపాధికి కృషి చేశారన్నారు, విదేశీ సంస్థల ద్వారా తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి రాష్ట్రంలోనే ఐటీ కంపెనీలను హైదరాబాదుకు తీసుకొచ్చిన ఘనత మన గత రాష్ట్ర ప్రభుత్వం కెసిఆర్ పరిపాలన జరిగిందన్నారు. ఐటీ అంటేనే హైదరాబాద్ హైదరాబాద్ అంటేనే ఐటి అని చెప్పుకునే విధంగా తెలంగాణ వైపు చూసే విధంగా కృషి చేశారన్నారు. ఐటీ కంపెనీలు గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, ఆపిల్, వంటి ఐటీ కంపెనీలను, తీసుకువచ్చి తెలంగాణలోని హైదరాబాద్ ను ఐటీ నగరంగా తీర్చిదిద్దారన్నారు, హైదరాబాద్ నడిబొడ్డున ఐటీ హబ్ ఏర్పాటు చేసి లక్షలాదిమంది నిరుద్యోగ యువకులకు ఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పించారని అన్నారు. పోలీస్ రంగంలో, గురుకులాల హాస్టల్లో, పంచాయతీ రాజ్, విభాగంలో,విద్యుత్ శాఖలో జెన్కో, సింగరేణిలో, వైద్య శాఖలో , అటవీ శాఖలో మున్సిపల్ శాఖలో మిషన్ భగీరథ నీటిపారుదల శాఖ ప్రభుత్వ వివిధ శాఖలలో అనేక నియామకాలు ఏర్పాటు చేసి తెలంగాణలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు, 33 జిల్లా కేంద్రాలను ఏర్పాటు చేసి జిల్లాకు ఒక్క వైద్య కళాశాలను ఏర్పాటు రాష్ట్రంలో ప్రతి నిరుపేద విద్యార్థి డాక్టర్ చదువు చదువుకునే కృషి చేశారన్నారు.

# నిరుపేదలకు అన్నదానం



**అక్షర వేదం/కోరుట్ల ఏప్రిల్ 25:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ని రుపేదలకు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ మెట్ పల్లి పట్టణానికి చెందిన ప్రజాకలం దినపత్రిక విలేకరి మ హమ్మద్ అజీమ్ పెళ్లిరోజు సందర్భంగా అ మ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి టీ యూడబ్ల్యూ జే(ఐజేయు) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బురం సంజీవ్ ,క్యాషి యర్ మక్స్ ద్ తదితరులు పాల్గొన్నారు

# బైపిసిలో ప్రతిభ కనబరిచిన రుష్ధ ఆఫీఫా

## - ఘనంగా సన్మానించిన వ్యవ సాయ కమిటీ మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్



**అక్షర వేదం/కోరుట్ల ఏప్రిల్ 25:** పట్టణానికి చెందిన రుష్ధ అఫీఫా షేక్ సాజిద్, ఫాతిమా ల కూతురు రాష్ట్రంలో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ 1000/ 983 8వ స్టేట్ ర్యాంక్ సాధించడంతో రు ష్ట అఫీఫా ను శుక్రవారం వ్యవసాయ క మిటీ మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్ ఘనంగా సన్మానించారు శుభాకాంక్షలు తెలియజేశారు మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ అందే మారుతి బాపూజీ నాయకులు షేక్ అ హ్మద్ కోరే రాజ్ కుమార్ సాజిద్ వాజిద్ తదితరులు పాల్గొన్నారు

# దళితుని సీఎం చేసినందుకా వరంగల్ సభ



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల్:** పది సంవత్సరాలపాటుగా తెలంగాణ బిడ్డలను మోసం చేసిన చరిత్ర బి ఆర్ ఎస్ పార్టీదికదా బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్ అధికారం ఉంటేనే ప్రజల సమస్యలు పట్టించుకుంటావా కేసీఆర్ ప్రజలను మాయ మాటలు చెప్పి మోసం చేయడానికి ఈ వరంగల్ సభ నువ్వు ఎన్ని సభలు పెట్టిన మీరు చేసిన అక్రమలో మీ నాయకులు మీ ఎమ్మెల్యేలు చేసిన అవినీతిలు ప్రజలలో ఇప్పుడు కూడా వేడెక్కుతుంది ప్రజలు అన్ని గమనిస్తున్నారు నిన్ను గెలిపించిన ప్రజలే ఒక్కరోజు కూడా నువ్వు అసెంబ్లీ ముఖం చూడని మీరు నీ కాన్సెన్సీ ప్రజలనే మోసం చేసిన ఘనత నీకే దక్కుతుంది కల్వకుంట్ల చంద్రశేఖర రావు మీరు ఎన్ని సభలు పెట్టిన ఎన్ని లిక్కర్లు పంచినా ప్రజలు మాత్రం తరిమి కొట్టడానికి ఉన్నారు

# రజతోత్సవ సభకు భారీ ఎత్తున తరలి వెళ్ళాలి

## - బిఆర్ఎస్ జియాగూడ విస్తృత స్థాయి సమావేశంలో నేతల పిలుపు

**హైదరాబాద్, ఏప్రిల్ 25 (అక్షర వేదం) :** బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం జియాగూడలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈనెల 27న పార్టీ 25 రజతోత్సవ సభ నిర్వహిస్తున్న తరుణంలో జియాగూడ నుంచి పెద్ద ఎత్తున భారీగా తరలి వెళ్లాలని ఈ మీటింగ్ బహిరంగ సభ విజయవంతం కావాలని జియాగూడ డివిజన్ నాయకులు కోరారు. అలాగే ఈ కార్యక్రమం జరగాలంటే కెసిఆర్ ఆరోగ్యంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. కె.శేఖర్ రెడ్డి, యాద శ్రీనివాస్ గుప్తా, శ్రీధర్, సాగర్, డివిజన్ అధ్యక్షులు నరహరి చారి, సి.బాబు, ఎం.కిషోర్ కుమార్, జై మోహన్, రఘునాథ్, సంగీత, అరుణ, అనిత, ప్రకాష్, పాలెం వెంకటేష్, ఎం.నరసింహులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు..

● ఇంటి నిర్మాణ ప్రతి దశలో ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుంది.. ● ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రీన్ ఛానల్ ద్వారా నిధుల విడుదల.. ● 4 విడతలలో ఇందిరమ్మ ఇండ్లకు నిధుల విడుదల.. ● భూ హక్కులపై రైతన్నలకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన: పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు..



**అక్షర వేదం/పెద్దపెల్లి:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో మరియు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు .అనంతరం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రోజున నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో మరియు అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ..10 సంవత్సరాల గత ప్రభుత్వ హయాంలో ప్రజలు పడిన ఇబ్బందులు గమనించి ప్రజా ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్ల అందించాలని లక్ష్యంతో 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని , ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు. గతంలో 2004 నుంచి 2014 మధ్యలో సుమారు 23 లక్షల ఇందిరమ్మ ఇండ్ల కట్టించామని ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇంటి నిర్మాణానికి ఎటువంటి నిబంధనలు లేవని, 400 చదరపు అడుగులు తగ్గకుండా స్థలంలో ఒక బాత్ రూమ్, ఒక కిచెన్ ఉండేలా నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. పేదలకు 4 విడతలలో ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయం అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిలు వేసిన తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు , ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు. భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టారని అన్నారు. భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులు పండించిన సన్న ధాన్యం నేడు మంచిర్యాల, ఆసిఫాబాద్ ,సిరిసిల్ల జిల్లాలకు కూడా తరలిస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే సారి 20 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేశామని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచితంగా బస్సులలో ప్రయాణం వంటి పథకాలను అమలు చేశామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు దేశంలో ఎక్కడా లేనివిధంగా మొదటి సంవత్సరంలోనే 56 వేల ఉద్యోగాలను కల్పించామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన నిర్మాణాలను సైతం పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని తెలిపారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు భారీగా పెంచామని అన్నారు.



గతంలో ప్రభుత్వాలు తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, పేదల అభివృద్ధికి కోసం పనిచేసే ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ బి.గంగయ్య,ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తహసీల్దార్, ఎంపీడీఓ మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీ లు మరియు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తి సంఘాల అభివృద్ధి అంశాలపై సమీక్ష



**అక్షర వేదం/భూపాలపల్లి :** జిల్లా కేంద్రంలో రైతు ఉత్పత్తి సంఘాలు ఏర్పాటు ద్వారా గ్రామీణ మహిళలకు, యువతకు ఉపాధి కల్పన అలాగే సన్న, చిన్నకారు రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించడానికి ఎంతో దోహదపడతాయని భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణరావు తెలిపారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 మరియు రైతు ఉత్పత్తి సంఘాల అభివృద్ధి అనే అంశాలపై సమావేశం నిర్వహించారు. గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించినట్లు తెలిపారు. సహకార సంఘాలు గ్రామీణ ప్రాంత ప్రజల పేదరికం తగ్గింపు, ఆర్థిక స్థితి స్థాపకత కోసం సమ్మిళిత వృద్ధికి ఎంతో దోహదపడతాయని అన్నారు. సహకార సంస్థలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయనేది ఈ సంవత్సరం ఇతివృత్తం స్లోగన్ గా తీసుకున్నట్లు తెలిపారు. నేటి ప్రపంచ సవాళ్లకు ధీటుగా సహకార సంస్థలు సామాజిక, ఆర్థిక పర్యావరణ కోణాలను ఎదుర్కొని అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో కీలకంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. జాతీయ సహకార సంస్థలతో చర్చలు జరిపి మెరుగైన ఫలితాలు సాధనకై కృషి చేస్తున్నట్లు జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లోని 8 లక్షల పైచిలుక సహకార సంస్థలు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నదన్నుగా నిలుస్తూ, పట్టణ, గ్రామీణ, బడుగు బలహీన వర్గాల పేదరిక నిర్మూలనలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని వారి అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. చిన్న సన్న కారు రైతులకు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగపరచడానికి సరికొత్త అభ్యుదయ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆర్థిక స్వావలంభన దిశగా, సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ వ్యవసాయ రంగాన్ని సహకార రంగంతో ముడివేసి జాతీయ స్థాయిలో సుమారు 10 వేల రైతు ఉత్పత్తి సంఘాలు ఏర్పాటుకు భారత సహకార మంత్రిత్వ శాఖ ప్రతిపాదించగా తెలంగాణలో 311 సంఘాలను ఎంపిక చేశారని వాటిలో మన భూపాలపల్లి జిల్లాలో 4 సంఘాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా సహకార అధికారి వాలియానాయక్, జిల్లా వ్యవసాయ అధికారి వీరునాయక్, సింగిల్ విండో చైర్మన్లు, కార్యదర్శులు, సహకార అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగ నైపుణ్యం పెంచేందుకు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని మంత్రికి ఎమ్మెల్యే వినతి

**అక్షర వేదం/జోగులాంబ గద్వాల్:** గద్వాలలో ఎమ్మెల్యే, కలెక్టర్ ను కలిసిన టాస్క్ ప్రతినిధుల బృందంజోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో చదువుకున్న మరియు చదువుకోని యువతి యువకులకు ఉద్యోగ నైపుణ్య అవకాశాలు పెంపొందించి ఉపాధి కల్పించాలని కోరుతూ ఇటీవల గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని ను కలిసి విన్నవించారు.మంత్రి సానుకూలంగా స్పందించారు. మంత్రి ఆదేశాల మేరకు ఈరోజు తెలంగాణ అకాడమిక్ ఫర్ స్కిల్స్ డెవలప్మెంట్ టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా మరియు ప్రతినిధుల బృందం గద్వాల ఎమ్మెల్యే కి ను కలిశారు. అనంతరం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తో పాటు వీరు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ని కలిసి వివరించారు. జిల్లా కేంద్రంలో మౌలిక వసతులు కల్పిస్తే ఉద్యోగ నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. అయితే త్వరలోనే మౌలిక వసతులు కల్పిస్తామని కలెక్టర్ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబు నాయుడు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## అర్ డి ఎస్ కాలువకు చిన్నోనిపల్లి రిజర్వాయర్ లింక్ చేయుటకు నాగర్ కర్నూల్ ఏంపి.మల్లు రవి గ్రీన్ సిగ్నల్

● నెట్టెంపాడు లింక్ కాలువ ను కూడా అభివృద్ధి చేస్తాము ● మల్లమ్మ కుంట కన్న 10 రేట్ల మేలు జరుగుతుంది అని ఇరిగేషన్ అధికారులు వెల్లడి ● ఆనందత్సవం లో నడిగడ్డ రైతాంగం... ● ఒకే దెబ్బకు,రెండు సమస్యలు పరిష్కరించిన ఏంపి మల్లు రవి



**అక్షర వేదం/ఉమ్మడి మహబూబ్నగర్:** ఏం పి మల్లు రవికి పలువురు అభినందన పాలాభిషేకం కు సిద్ధపడ్డ రైతులు..నడిగడ్డ లోని అలంపూర్ నియోజకవర్గము లో, అర్ డి ఎస్ మీద ఆధారపడి అనేకమంది రైతులు పంటలు సాగు చేస్తున్నారు.అర్ డి ఎస్ రైతులు కు,మల్లమ్మ కుంట ప్రాజెక్ట్ కన్నా,10 రేట్లు ఉపయోగపడే ,చిన్నోనిపల్లి లింక్ కాలువ ఎంతో ఉపయోగం అని,ఇరిగేషన్ అధికారులతో చర్చించి,చినోనిపల్లి రిజర్వాయర్ కి 3కే ఏం దూరం లో ఉన్న అర్ డి ఎస్ ను కలుపుటకు నాగర్ కర్నూల్ ఏం పి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగింది.ఇంత వరకు ఎవరు కూడా,రైతుల క్షేమాన్ని సరిగా ఆలోచించలేదు,,కానీ,ఇలా మల్లమ్మ కుంట బాధిత రైతులు కు మేలు చేస్తూ,మళ్ళీ అర్ డి ఎస్ రైతాంగం కోసం చిన్నోనిపల్లి రిజర్వాయర్ లింక్ కెనాల్ గురించి ఆలోచించి,నిర్ణయము తీసుకోవడం,అదే విదంగా నెట్టెంపాడు లింక్ కాలువ కూడా అబివృద్ధి చేస్తామని తెలియచేశారు.. ఏం పి. మల్లు రవి కి రైతులు కృతజ్ఞతలు తెలియచేస్తూన్నారు...ఇలా అన్ని విషయాలు పరిష్కరించడం ఎంతో గొప్ప విషయం అని నాయకులు ప్రజా సంఘాలు మాట్లాడుతూ వున్నారు.ఒకే దెబ్బకు రెండు పరిస్కారాలు చూపించిన ఏం పి. మల్లు రవి కి ఎంతో రుణపడి అలంపూర్ రైతాంగం ఉంటుందని కొనియాడుతున్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న చిన్నమందడి బిఆర్ఎస్ నాయకులు

● కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**అక్షర వేదం/వనపర్తి :** పెద్దమందడి మండలం చిన్నమందడి గ్రామానికి చెందిన పలువురు బి ఆర్ఎస్ నాయకులు శుక్రవారం గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారుహైదరాబాదులోని ఎమ్మెల్యే మేఘారెడ్డి కార్యాలయంలో ఎమ్మెల్యే వీరికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారునిరుపేదలకు ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పార్టీ పాలనపై నమ్మకం ఏర్పడిందని నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీతోనే లబ్ధి చేకూరుతుందని భావించి తాము బి ఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరినట్లు వారు పేర్కొన్నారుపార్టీలో చేరిన వారిలో కొమ్ము నరసింహ, కె రమేష్, శివకుమార్, వీ మహేష్, కొమ్ము బాలరాజు, వి గోపాల్, కొమ్ము సురేష్, కొమ్ము రాజకుమార్, కొమ్ము ఆంజనేయులుతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారుకార్యక్రమంలో పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మణిగిల్ల తిరుపతిరెడ్డి, చిన్నమందడి రవి తదితరులు పాల్గొన్నారు.



## పహాల్గాం ముష్కర దాడిపై జగిత్యాల వాకర్స్ నిరసన



**అక్షర వేదం/జగిత్యాల ఏప్రిల్ 25:** జగిత్యాల పట్టణం లోని శుక్రవారం ఉదయం వివేకానంద స్టేడియం, ఎస్ కె ఎన్ అర్, మునిసిపల్ పా ర్క్, ధరూర్ క్యాంపు వాకర్స్ అ సోసియేషన్స్ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ పహాల్గం లో పర్యాటకుల పై జరిగిన ముష్కర దాడి పై నిరసన చేపట్టారు.వాకర్ సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొని సుమారు 500 బైక్స్ పై తహసీల్ చౌక్, కొత్తబాస్టాండ్, ట వర్ క్లక్,గంజ్, హనుమాన్ వాడ ఎస్ కె ఎన్ ఆర్ మీదుగా పాత బ స్టాండ్ వరకు బైక్ ర్యాలీ చేపట్టి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాద లు చేసారు.అంతకు ముందు వా కర్స్ తహసీల్ చౌక్ లో ఉగ్రవాద చ ర్యకు మృతి చెందిన వారికి సం తాపంగా 2 నిముషాలు మౌనం పా టించారు. వాకర్స్ మాట్లాడుతూ ప ర్యాటకు ల పై పాశవిక దాడికి పా ల్పడ్డ ఉగ్రవాధులను కఠినంగా శిక్షిం చాలని పలువురు పేర్కొన్నారు. అధ్యక్షులుమరియు ప్రధాన కార్యదర్శులు కార్యవర్గ స భ్యులు మరియు దాదాపు 600 మంది పైచిలుకు పాల్గొన్నారు

## పహల్గాం ఘటనకు.. కన్నీటి నివాళులు ..!



**అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్ 25:** రాయికల్ పట్టణంలోని ఇటిక్యాల లో పహెల్గాం దాడిలో అమరులైన యాత్రికులకు ఇటిక్యాల ముస్లిం కమిటీ నివాళులర్పించారు. అనంతరం వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థనలు చేశారు ఉగ్రవాదానికి కులం మతం లేదని అన్నారు కుల,మత ప్రాంతం బేధం లేకుండా అన్నదమ్ముళ్ల కలిసి మెలుగుతున్న భారతదేశంలో మతం పేరుతో మరణ హోమం సృష్టించాలనుకోవడం అవివేకం . సామాన్యులను చుట్టుముట్టి ఆటావికంగా హత్య చేసి గెలిచామనుకోవడం అసమర్థుల చర్య అక్కడ ఆగిన ఊపిరి ప్రతి భారతీయుల్లోని ఉద్రేకం రగిల్చింది.జమ్ము కాశ్మీర్ లోని అనంత్నాగ్ జిల్లా పహల్గాంలోని బైసరన్ లోయలో పర్యాటకులపై పాకిస్తాన్ ముష్కరుల ఉగ్రవాదులు తుపాకులతో విచక్షణారహితంగా దాడి చేయడాన్ని బాధాకరమైన ఘటన అని అన్నారు

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం...



**అక్షర వేదం/పెద్దపెల్లి:** సుల్తానాబాద్ మండలం సాంబయ్యపల్లి శివారులోని గర్రెపల్లి చెరువులో గుర్తు తెలియని మహిళ(40-45) మృతదేహం శుక్రవారం లభ్యమైంది. ఎస్సై శ్రావణకుమార్ తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని మహిళ మృతదేహం కుళ్లిన స్థితిలో ఉండగా జీన్స్ ప్యాంటు, ఒకదానిపై ఒకటిగా మూడు షర్టులు వేసుకొని ఉందని, ఆమె ప్యాంటు జేబులో మధ్యప్రదేశ్ కు చెందిన లేఖన్ సింగ్ పేరుతో కలిగిన పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన డెబిట్ కార్డు లభించింది. ఎవరైన ఆచూకి తెలిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా ఎస్సై సెల్ నెంబర్ 8712656511కు సమాచారం అందించాలన్నారు.

## ఆర్యవైశ్య కమిటీ ప్రమాణ స్వీకారం

**అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 15:** శుక్రవారం రోజున ఆర్యవైశ్య కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షులుగా ఎల్లంకి వంశీధర్, జనరల్ సెక్రటరీగా కే శెట్టి రమేష్, ట్రెజరర్ గా రాగంటి మనోహర్ ఎన్నికయ్యారని ఒక ప్రకటనలో వారు తెలియజేశారు.



# ఉగ్రవాదాన్ని రూపుమాపాలి....!

- పచ్చని పహల్గాం లోయలో మరణించిన అమరవీరులకు నివాళులు
- కేంద్రం ప్రభుత్వం ఉగ్రవాదుల ఏరివేతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- ఇండస్ వాటర్ ట్రీటీని నిలుపుదల చేసి ప్రేరేపుతులను శిక్షించాలి
- దేశం మొత్తం ముక్తకంఠంతో ఈ దుశ్చర్యను ఖండిస్తోంది
- వనపర్తి పౌర సంబంధాల అధికారి.సీతారాం



**అక్షర వేదం/వనపర్తి :** పచ్చని ప్రకృతి రమణీయతతో పర్యాటకులను ఆకర్షిస్తున్న పహల్గాంలో జరిగిన దాడితో భయానక పరిస్థితులు నెలకొనే లా చేసిన ఉగ్రవాదాన్ని రూపుమాపాలని వనపర్తి ప్రజా సంబంధాల అధికారి సీతారాం తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఉగ్రదాడి కి నిరసనగా, అందులో మరణించిన అమరవీరులకు కొవ్వొత్తుల ప్రదర్శనతో వనపర్తి వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో శుక్రవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీపీఆర్ఓ సీతారాం మాట్లాడుతూ భారతదేశంలో అన్ని మతాలు, కులాల ప్రజలు ఐక్యమత్యంతో జీవిస్తున్నారని, ఒకరి కష్ట సుఖాల్లో ఒకరు పాలుపంచుకుంటున్నారని తెలిపారు. భారత ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దు చేసి కాశ్మీర్ ను అభివృద్ధి చేస్తోందని, కొన్నేళ్లుగా పర్యాటకరంగం ఊపందుకుందని అన్నారు. వివిధ రాష్ట్రాలు, దేశాలకు చెందిన పర్యాటకులు పహల్గాం కు వెళ్తూ స్వేచ్ఛగా ప్రకృతిని ఆస్వాదిస్తున్నారని అన్నారు. కానీ ఇది ఓర్వలేని వారు ఉగ్రవాదులను ప్రేరేపించి.. పచ్చని కాశ్మీర్ లో అలజడి సృష్టించేందుకు దాడి చేయించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు ప్రతీ విషయాన్ని పరిగణలోకి తీసుకొని.. ఎలా కట్టడి చేయాలో ప్రత్యేక ప్రణాళిక రచించాలని కోరారు. ఇండస్ వాటర్ ట్రీటీని వెనువెంటనే నిలుపుదల చేయడంతోపాటు క్రాస్ బార్డర్ టెర్రరిజాన్ని నిర్మూలించేందుకు సాయుధ బలగాలకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలని అన్నారు. భారతదేశం శాంతిని కోరుకుంటుందని అలా అని మన పౌరులపై దాడి చేసి చంపేస్తే ప్రతిఘటన కూడా తీవ్రంగా ఉండాలన్నారు. సీనియర్ జర్నలిస్టు కొండన్న మాట్లాడుతూ భారతదేశంలో ఎప్పుడు ఉగ్రదాడి జరిగినా దాయది పాకిస్థాన్ హస్తం ఉందని తేటతెల్లమైందని అన్నారు. ఉగ్రవాదాన్ని తరాలుగా పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఇప్పటికే ఆ దేశం ఆర్థికంగా చితికిపోయినా.. దేశాభివృద్ధిని వదిలేసి.. కేవలం ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సంబంధాల శాఖ అధికారి.(డిపీఆర్ఓ)సీతా రాం నాయక్, వర్కింగ్ సీనియర్ జర్నలిస్టులు. నోముల రవీందర్ రెడ్డి, బోలెమోని రమేష్, కొండన్న యాదవ్, జానీ,బొడ్డుపల్లి లక్ష్మణ్,పికిలి రాము,ఖలీల్, జర్నలిస్టులు.గోపాల్,దినేష్, కుమార్,శ్యామ్, శ్రీనాథ్,మల్లి ఖార్జున్, తిరుపతి, బంకల రవి, పురుషోత్తం, గోపాల్, అనిల్, గట్టు శేఖర్,బొడ్డుపల్లి రాజు, అరుణ్ రాజ్, మదనాపురం రవి, గోపాల కృష్ణ,రాములు,గంధం రవి,ఫోటో గ్రాఫర్స్. యూసఫ్, ఆంజనేయులు, శ్రీకాంత్,శేఖర్, తదితరులు పాల్గొన్నారు



## సిమ్స్ మెడికల్ కాలేజీ విద్యార్థుల హవా..!

**- త్వరలో పీజీ కోర్సులు ప్రారంభం కానున్నాయని ప్రిన్సిపాల్ హిమ బిందు తెలిపారు**

**అక్షరవేదం/గోదావరిఖని: ఏప్రిల్ 25:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (సిమ్స్) కాలేజ్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు హవా కొనసాగించారు. 150మంది విద్యార్థుల్లో 138మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, అందులో 28మంది 75శాతంతో అత్యున్నత ప్రతిభ కనబరిచారని శుక్రవారం సిమ్స్ ప్రిన్సిపాల్ హిమబిందు విద్యార్థులను అభినందించారు. కళాశాలకు అనుబంధంగా నిర్వహిస్తున్న ఆసుపత్రిలో అధనాతన వైద్య సౌకర్యాలు కల్పించామని, ప్రజలు సద్వినియోగపరచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని విభాగాల్లో వైద్యులు రానున్నారని తెలిపారు. అలాగే నాలుగు విభాగాలలో పీజీ కోర్సు ప్రారంభించనున్నామని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తెలిపారు.

## డివిజన్ మీడియా రిపోర్టర్ జన్మదిన వేడుక




**అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 25:** మంథని పట్టణంలోని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ లో శుక్రవారం రోజున సూర్య దిశ మంథని ఆర్సీ రిపోర్టర్ ఎగోలపు సంతోష్ గౌడ్ జన్మదిన వేడుకలు క్లబ్ సభ్యులు అందరూ కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మోత్కూరు శ్రీనివాస్ తో పాటు, తెలంగాణ సనాతన ధర్మ ప్రచార సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడగోని రాజమౌళి గౌడ్ ప్రత్యేకంగా సంతోష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సభ్యులంతా హృదయపూర్వకంగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ మీడియా జర్నలిస్టులు చీరాల రవీందర్, నాంపల్లి శ్రీనివాస్,మాదేశి శ్రావణ్ కుమార్, అసంపల్లిస్వామి,ఆకుల వేణు,ఎండీ సుభాన్,మంథని లక్ష్మణ్, ఆకుల రాజు,అరిగెల నారాయణ గౌడ్,సదానందం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి స్కూల్ అన్యువల్ డే సెలబ్రేషన్స్



**అక్షర వేదం/మంథని: ఏప్రిల్ 15:** పోషణ అభియాన్ లోని పోషణ పక్షంలో భాగంగా అంగన్వాడి స్కూల్ అన్యువల్ డే సెలబ్రేషన్స్ శుక్రవారం రోజున ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మంథని ఆధ్వర్యంలో సెంటనరీ కాలనీలోని కమ్యూనిటీ హాల్ లో పోషణ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణిలకు,శ్రీమంతాలు,అన్నదానం, అక్షరాభ్యాసం చేయడం జరిగింది. ఉద్దేశించి పలువురు గర్భిణీల ఆరోగ్యం గురించి సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సమావేశంలో డిఎం,హెచ్ఓ అన్న ప్రసన్న,డిస్ట్రిక్ట్ జడ్జ్ స్వప్న రాణి,బిడబ్ల్యు ఓ వేణుగోపాల్ రావు,రామగిరి ఎంపీడీవో శైలజ,సిడిపిఓ పుష్పలత, సూపర్వైజర్స్,అంగన్వాడీ టీచర్స్,ఆయాలు పాల్గొన్నారు..

## ఉగ్రవాదుల దాడిని ఖండించిన అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు



**అక్షర వేదం/మహ ముత్తారం:** పహల్గాంలో పర్యాటకులపైన జరిగిన ఉగ్రవాదుల దాడిని మహాముత్తారం మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రామగిరి రాజు తీవ్రంగా ఖండించారు. భారత సైన్యం తక్షణమే రాక్షస చర్యలకు పాల్పడిన ఉగ్రవాదులను అంతమొందించాలన్నారు. ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి కుటుంబాలకు కోటి రూపాయలు, గాయపడిన వారికి 25 లక్షల నష్టపరిహారాన్ని కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావుతం కాకుండా పాకిస్తాన్ దేశంతో ఉన్నటువంటి వ్యాపార, వాణిజ్య లావాదేవీలను నిలిపివేయాలని, ఉగ్రవాద చర్యలను తక్షణమే తిప్పి కొట్టాలని రాజు డిమాండ్ చేశారు.

## నిష్పక్షపాతంగా ఇందిరమ్మ లబ్ధిదారులు ఎంపిక



**అక్షర వేదం/కోరుట్ల ఏప్రిల్ 25:** కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు, జు వ్వాడి కృష్ణారావు ల ఆదేశాల మేరకు అధికారుల సమన్వ యంతో లబ్ధిదారుల ఎంపిక నిష్ప క్షపాతంగా జరుగుతుం ది.అలాగే రేషన్ కార్డులో కొత్త పేర్ల నమో దు కొరకు అప్లై చేసుకున్న వారికి రేషన్ కార్డులు వచ్చినందున స్థానిక మీ సేవ కేంద్రాల్లో సంప్రదించాలని మరియు నూ తన రేషన్ కార్డుల అప్లై కొరకు ప్రభుత్వం అవకాశము ఇ చ్చినందున ప్రజలు పథ కాన్ని సద్వి నియోగం చేసుకోగలరు. త్వ రలోనే కొత్త పింఛను పథకం కూడా ప్రా రంభమవుతుందని అర్హులైన ప్రతి ఒక్క రికి ప్రభుత్వం పథకాలను అందిస్తుంద ని ఎలాంటి అపోహలకు గురి కావద్దని పథకాలు వర్తింప చేస్తామని ఆశ చూపి ఎవరైనా దళారులు డబ్బులు అడిగితే స్థానిక పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో తెలియజేయాలని,ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలను కో రారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జె ట్టి లింగం ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యద ర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్,సేవాదళ్ జి ల్లా అధ్యక్షుడు నాయిని సురేష్,యువ జన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుల్లూ రి వెంకటేష్,నాయకులు సుంకే ప్రసాద్, 1,6,7 వ వార్డు ల ఇంచార్జి లు పెద్దగొండ నరేష్, బుర్ర మహేందర్,దేవులపల్లి శంక ర్, శ్రీ ధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలతో ముస్లిం సోదరుల ప్రార్ధనలు



**అక్షర వేదం/టేక్మాల్, ఏప్రిల్ 25:** జమ్మూ కాశ్మీర్ పహాల్గంలో టూరిస్టులపై ఉగ్రవాదులు 27 మందిపై కాల్పులు జరిపి చంపడం చాలా బాధాకర విషయం అని ఇలాం టి దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని టేక్మాల్ ముస్లిం మత పెద్దలు అన్నారు. శుక్రవారం టేక్మాల్ లో ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రార్థనలో పాల్గొని అమరులైన వారికి సంతాపం తెలిపారు. హిందుస్థాన్ జిందాబాద్. పాకిస్తాన్ ముర్దాబాద్ అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎం ఏ సలీమ్ మాట్లాడుతూ భారత్ పై ఇలాంటి ఉగ్రదాడులు జరగకుండా పాకిస్తాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశ రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకున్న భారతీయులుగా తామంతా అండగా నిలుస్తామన్నారు. దాడు లకు ఇస్లాం మతం ఏనాడు ప్రోత్సహించదని అన్నారు. మ తం పేరుతో అల్లర్లు సృష్టించే వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.




## ఉగ్రమూకల దాడిని నిరసిస్తూ తీగల గుట్టపల్లిలో భారీ క్యాండిల్ ర్యాలీ....

**అక్షర వేదం/కరీంనగర్,ఏప్రిల్25:** జమ్మూ కాశ్మీర్లో ని పహల్గాం ఉగ్రదాడిపై ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లిలో కోదండ రామాలయ కమిటీ, ఉపాధ్యాయ సేవా సమితి, నిఫా, హిందూ సంఘాలు, మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తీగల గుట్టపల్లిలో మృతులకు సంతాపాన్ని తెలియజేసి, నివాళులర్పిస్తూ భారీ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో ప్రజలు ప్రశాంతంగా ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో వహల్గాం ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. మతం అడిగి మరీ మారణకాండ సృష్టించడం, అత్యంత హేయనీయమన్నారు. ఉగ్రముకల దాడి ఇదొక క్రూరమైన, అమానవీయమని , పర్యాటకులను అమాయక పౌరులను, ప్రజలను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడడం పిరికిపంద చర్య అని తెలిపారు. ఉగ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు చెప్పారు. దాడి ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి దొంగ దెబ్బలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయ లేరని పేర్కొన్నారు. ఉగ్రవాదులు చేసిన దాడులకు మూల్యం చెల్లించుకోక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదుల పట్ల భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.కోదండ రామాలయ ఆలయ కమిటీ చైర్మన్ పాకాల రామ్ రెడ్డి, నిఫా రాష్ట్ర అధ్యక్షులు కే యాదవ రాజు ,శ్రీ కోదండ రామాలయం ఉపాధ్యాయ సేవాసమితి సభ్యులు కాణిగంటి రాజమౌళి, అంజయ్య, హేమ నాగరాజు, ఓప్పుల కరుణాకర్, సదానందం, తునికే అశోక రాజు, జెల్ల నరేందర్, భరత కుమారస్వామి, పోతు ప్రభాకర్, శ్రీనివాస్,రఘునందన్,రాజురెడ్డి, దుగ్యాల భూమ రావు, మేచినేనిఅశోక్ రావు,రాజ్కుమార్,హిందూ సంఘాల నేతలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మలేరియా కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: డిప్యూటీ కమిషనర్ జగన్

- ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పాదయాత్ర




**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఏప్రిల్ 25:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ మలేరియా నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్కిల్ ఎంటమాలజీ,శానిటేషన్ విభాగాల ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు.ఈ సంద ర్భంగా సర్కిల్ కార్యాలయం నుంచి ఈసీఐఎల్ చౌరస్తా వరకు పాదయాత్ర నిర్వహించారు.తిరిగి సర్కిల్ కార్యాలయం వరకు పాదయాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా మలేరియా నిర్మూలన కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను ప్లకార్డులు ప్రదర్శిస్తూ పాదయాత్రలో పాల్గొన్నారు. సర్కిల్ కార్యాలయ ప్రాంగణంలో మలేరియా నిర్మూలన కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తూ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. దోమ కాటు ద్వారా మలేరియా ఎలా సంక్రమిస్తుందో వివరించారు.మస్కిటో లార్వాను చూపిస్తూ అనాఫిలిస్ మస్కిటో ద్వారా మలేరియా వ్యాధి వ్యాప్తి చెందుతున్నదని ప్రజలకు అవగాహనను కల్పించారు.కాప్రా సర్కిల్ అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ డి. రమేష్ మాట్లాడుతూ లార్వా నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం కాప్రా సర్కిల్ కార్యాలయం ప్రాంగణంలో నీటి నిలువ ప్రాంతాలను గుర్తించి అందులో మస్కిటో లార్వా అభివృద్ధి చెందకుండా తీసుకునే చర్యలను వివరించారు. ఏఎంసీ సుదర్శన్,ఎంటమాలజీ, శానిటేషన్,సూపర్వైజర్లు ఎంట మాలజీ శానిటేషన్ వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

# కొందరితో బంధానికి నిర్వచనం ఉండదు

**• సమంతతో సినిమా చేస్తానన్న సుధా కొంగర**

కొందరితో బంధం బలంగా ఉంటుందని..దానికి నిర్వచనం ఇవ్వలేమని ప్రముఖ నటి సమంత అన్నారు.ఒక్క అంశం ఆధారంగా కెరీర్‌ను నిర్ణయించలేమని సమంత అన్నారు. తాజాగా కోలీవుడ్‌లో నిర్వహించిన గోల్డెన్ క్వీన్ పురస్కారాల్లో సమంత గోల్డెన్ క్వీన్‌గా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే దర్శకుడు, నటుడు రాహుల్ రవీంద్రన్‌తో తన అనుబంధాన్ని పంచుకున్నారు. నాకు ఆరోగ్యం బాగాలేనప్పుడు రాహుల్ నావెంటే ఉన్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ నాతోనే ఉంటూ జాగ్రత్తగా చూసుకున్నాడు. మా అనుబంధానికి పేరు పెట్టలేను. నా స్నేహితుడు, సోదరుడు, కుటుంబ సభ్యుడు, రక్తసంబంధీకుడా అని చెప్పలేనని అన్నారు. అభిమానుల గురించి మాట్లాడుతూ.. ఇంతమంది అభిమానులను సొంతం చేసుకోవడం నా అదృష్టం. లక్‌తో పాటు– నేను పడిన కష్టమే ఈరోజు ఇంతమంది అభిమానానికి కారణం. దేవుడిచ్చిన వరంగా భావిస్తాను. మనం తీసుకునే ఒక్క నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని కెరీర్ ఎలా ఉంటు–ందో చెప్పలేం. ఒకవేళ ఎవరైనా అలా డిసైడ్ చేస్తే అది అబద్ధమే అవుతుంది. తెలిసి, తెలియక తీసుకున్న ఎన్నో నిర్ణయాలు కెరీర్‌పై ప్రభావం చూపుతాయని సమంత తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకురాలు సుధ కొంగర మాట్లాడుతూ సమంతపై ప్రశంసల వర్షం కురిపించారు.సమంతకు నేను అభిమానిని. 5 సంవత్సరాలుగా ఆమెను దగ్గర నుంచి చూస్తున్నాను. ఆమె




బాధపడినప్పుడు నాకు కన్నీళ్లు వచ్చేవి. సమంతను చూసి ఎంతోమంది అమ్మాయిలు ధైర్యం తెచ్చుకోవాలి. ఆమెతో సినిమా తీయాలని రెండుసార్లు ప్రయత్నించాను. కానీ, కుదరలేదు. ఎప్పటికైనా సమంతతో కచ్చితంగా సినిమా తీస్తాను. ఆమె నటించిన 'ఊ అంటావా..' పాట నాకు చాలా ఇష్టం' అని చెప్పారు. ఈ మాటలకు సమంత స్పందిస్తూ.. తనకు యాక్షన్ ఫిల్మ్ చేయాలనుందని చెప్పారు. కచ్చితంగా యాక్షన్ ఫిల్మ్ చేద్దామని సుధ అన్నారు.

# హిట్–3 పెద్దలకు మాత్రమే




నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన సినిమా హిట్ 3. విడుదలకు సిద్ధంగా ఉంది. యంగ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో నానిని ఇప్పటి వరకు చూడని కొత్త యాంగిల్‌లో చూడబోతున్నాం. ఆ మధ్య రిలీజ్ అయిన టీజర్ తో ఇటీవల రిలీజ్ అయిన ట్రైలర్ చుస్తే ఈసారి వైలెన్స్‌కే వణుకు పుట్టించేలా ఉన్నాడు నాని. దసరా, సరిపోదా శనివారం లాంటి మాస్ సినిమాలు చేసినప్పటికీ హిట్ 3తో ఊహించని ఊచకోతకు రెడీ అవుతున్నాడు నాని. కాగా హిట్ 3 వరల్డ్ వైడ్ గా మే 1న రిలీజ్ కానుంది. రిలీజ్ కు వారం మాత్రమే గడువు ఉన్న నేపథ్యంలో ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచారు మేకర్స్. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న హిట్ 3 కు సెన్సార్ సభ్యులు ఎ సర్టిఫికెట్ అందించారు. సినిమాలో హింస, రక్తపాతం, వైలెన్స్ ఎక్కువగా ఉందని 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసారు. 13 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న వారికి అనుమతి లేదని చిన్న పిల్లలు ఈ సినిమాకు దూరంగా ఉండాలని సూచించింది. నాని స్వయంగా నటిస్తూ నిర్మిస్తున్న సినిమా కావడంతో ప్రమోషన్స్ ను భారీ ఎత్తున జెట్ స్పీడ్ లో చేస్తున్నాడు నాని. ఈ హిట్ సిరీస్ లోని తోలి రెండు బాగాలు హిట్ కావడంతో పాటు– నేచురల్ స్టార్ మోస్ట్ వాయిలెంట్ గా కనిపిస్తుండడం సినిమాకు గ్రాండ్ ఓపెనింగ్ తీసుకువచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ సినిమాపై ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టు–కున్నారు. మరి అంచనాలు హిట్ 3 ఏ మాత్రం అందుకుంటదో మరోక వారం రోజుల్లో తెలుస్తుంది.




# మరోమారు రజనీ సార్‌తో ఫహాద్ స్క్రీన్ షేర్

మలయాళ నటుడే అయినా సౌత్‌లో సూపర్బ్ పాపులారిటీ తెచ్చుకున్నాడు ఫహాద్ ఫాజిల్. 'పార్టీ లేదా పుష్పా' అనే డైలాగ్‌తో తెలుగులో తన ఇమేజ్‌ను మరింత పెంచుకున్నాడు. అలాగే పలువురు స్టార్ హీరోల చిత్రాల్లో నటించి తనదైన యాక్టింగ్‌తో మెస్మరైజ్ చేసిన ఫహాద్.. ఓ క్రేజీ కాంబోను రిపీట్ చేయబోతున్నాడట. ఇప్పటికే సూపర్ స్టార్ రజినీకాంత్ 'వేట్టయాన్'లో కీలక పాత్ర పోషించిన ఫహాద్.. మరోసారి రజినీతో స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నట్టు– తెలుస్తోంది. నెల్సన్ దిలీప్ కుమార్ రూపొందిస్తున్న 'జైలర్ 2'లో ఓ ఇంపార్టెంట్ రోల్ కోసం ఫహాద్‌ను సంప్రదించగా, తను గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. త్వరలోనే ఈ క్రేజీ కాంబోపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. 'వేట్టయాన్'లో వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు హైలైట్‌గా నిలవగా, 'జైలర్ 2' చిత్రంపైనా అంచనాలు ఏర్పడ్డాయి. అలాగే 'జైలర్'లో అతిథి పాత్రలు పోషించిన మో హన్ లాల్, శివ రాజ్‌కుమార్‌లు ఇందులోనూ కొనసాగుతారా లేదా అనేది తెలియాల్సి ఉంది. సన్ పిక్చర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

# సారంగపాణి జాతకం బాగుంది !

యువ కథానాయకుడు ప్రియదర్శి వరుస సినిమాలతో మంచి ఫామ్‌లో ఉన్నారు. సున్నితమైన కథలు, స్వచ్ఛమైన హాస్యానికి పెట్టింది పేరు దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన కామెడీ ఎంటర్‌టైనర్ 'సారంగపాణి జాతకం'. కుటుంబం మొత్తాన్ని థియేటర్‌కి కదిలించేంతగా నవ్వులు ఇందులో పండాయని అంటున్నారు. సారంగపాణి (ప్రియదర్శి) హ్యుందాయ్ కార్ల కంపెనీలో ఓ సేల్స్‌మేన్. రెండేళ్లుగా బెస్ట్ సేల్స్‌మెన్‌గా కొనసాగుతుంటాడు. అదే కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తుంటుంది మైథిలీ (రూప కొడువాయూర్). ఆమె ప్రేమలో ఉన్న సారంగకి చిన్నప్పటి నుంచీ జాతకాలపై నమ్మకం. ఆ రోజు కూడా అద్భుతమైన రోజు అని తెలిశాకే మైథిలీకి తన ప్రేమ విషయం చెప్పాలని ఆఫీస్‌కి బయల్దేరతాడు. మైథిలీయేమో నమ్మకాల్ని పట్టించుకోని ఆధునిక భావాలున్న ఓ యువతి. సారంగ తాను ప్రేమిస్తున్న సంగతిని చెప్పేలోపే మైథిలీ తన మనసులో మాటని చెబుతుంది. దాంతో ఆ ఇద్దరి ప్రేమకథ సుఖాంతమవుతుంది. ఇద్దరికీ వివాహం కూడా నిశ్చయమవుతుంది. ఇంతలో ఓ రోజు పబ్‌లో హస్త సాముద్రికుడైన జిగేశ్వరానంద (అవసరాల శ్రీనివాస్)ని కలుస్తాడు సారంగ. చేయి చూసి భవిష్యత్తులో ఓ మర్డర్ చేస్తావని చెబుతాడు. అసలే జాతకాల్ని అతిగా నమ్మే సారంగ... మర్డర్ భయంతో తన పెళ్లిని వాయిదా వేసుకుంటాడు. జాతకంలో ఎలాగూ ఓ మర్డర్ చేస్తానని ఉంది కాబట్టి... పెళ్లికి ముందే ఆ పనిని పూర్తి చేస్తే తర్వాత తన వైవాహిక జీవితానికి ఏ సమస్యలు రావు కదాని ఓ నిర్ణయానికొస్తాడు. తన చిన్ననాటి మిత్రుడు, తనతోపాటే పనిచేసే చందు (వెన్నెల కిశోర్)తో కలిసి మర్డర్‌కి వ్యూహం పన్నుతారు.




వీళ్లు హత్య చేయాలనుకున్న అహోబిల రావు (తనికెళ్ళ భరణి) ఎవరు? అతన్ని హత్య చేశారా లేదా? తదితర విషయాలు సినిమా కథలో భాగంగా వచ్చేవి. కథతో నవ్వించే సినిమాలు తెలుగులో వచ్చి చాలా కాలమైంది. కామెడీ అంటే లాజిక్ లేని సన్నివేశాలు, ద్వంద్వార్థాలతో కూడిన సంభాషణలేనేమో.. అలా కాకుండా ప్రేక్షకుల్ని నవ్వించడం కష్టమేమో అన్నట్టుగా ఈ మధ్య సినిమాలు వస్తున్నాయి. అందుకు భిన్నంగా కథ నుంచే స్వచ్ఛమైన వినోదం పుట్టించే ప్రయత్నం చేశారు. ఇందులోనూ క్రేజీగా వ్యవహరించే పాత్రలు, సిల్లీగా అనిపించే సన్నివేశాలు ఉన్నా అవన్నీ కథలో భాగంగానే వస్తుంటాయి. అతిగా నమ్మడంతో ఎన్ని అనర్థాలో చెప్పే ఈ కథకి దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి మార్క్ రచన ప్రధానబలం. నేపథ్యం కొత్తదేమీ కాకపోయినా, కథ, కథనాలు ఊహకందినా సినిమాలో హాస్యంపాళ్లు మాత్రం ఎక్కడా తగ్గవు. శ్రీనివాస్ అవసరాల రాకతో సినిమా గమనం మారిపోతుంది. జాతకంలో ఉన్న మర్డర్‌ని పెళ్లికి ముందే చేయాలని ప్రియదర్శి, వెన్నెల కిశోర్ ఓ నిర్ణయానికి వచ్చే సన్నివేశాల నుంచి థియేటర్‌లో అసలు సిసలు సందడి మొదలవుతుంది. అక్కడి నుంచి వీళ్లు హత్య చేసేందుకు ఎంచుకునే వ్యక్తులు, అక్కడ వ్యూహాల్ని అమలు చేసేందుకు పడే పాట్లు–, ఆ సందర్భంలో పండే హాస్యం సినిమాకి హైలైట్. ముఖ్యంగా బామ్మ ఎపిసోడ్ ఆకట్టుకుంటుంది. ద్వితీయార్ధంలో హీరోహీరోయిన్ల మధ్య దూరం పెంచి, ఆ నేపథ్యంలో సంఘర్షణని ఆవిష్కరిస్తారేమో అని ఆశించగా, దర్శకుడు మళ్లీ కామెడీ కోణంలోనే కథని మలుపు తిప్పాడు. ప్రియదర్శి, వెన్నెల కిశోర్‌కి వైవా హర్షతోపాటు– మరికొన్ని కొత్త పాత్రలు తోడవడంతో మరిన్ని నవ్వులు పండుతాయి. కథ విశాఖపట్నంలోని హోటల్‌కి చేరాక సన్నివేశాలన్నీ అక్కడక్కడే తిరుగుతుంటాయి. పాత్రలన్నింటినీ ఒక చోటకి చేర్చి నవ్వులు రాబట్టడం, కథని ముగించిన తీరు బాగుంది. దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి తెలుగుదనానికి పెద్దపీట వేస్తారు. ఇందులో అచ్చ తెలుగు సంభాషణలు, ప్రాసలు, పదప్రయోగాలు చాలానే ఉన్నాయి. అదే సమయంలో ఆంగ్ల సంభాషణలు కూడా ఎక్కువగా వినిపిస్తాయి. కొన్నైతే సోషల్ మీడియాని బాగా అనుసరించేవాళ్లకి మాత్రమే అర్థమయ్యేలా ఉంటాయి. ఎక్కడా అసభ్యకరమైన సన్నివేశాలు ఉండవు.

# సూర్యతో మరోమారు జతకట్టబోతున్న కీర్తి

కీర్తి సురేష్..పేరు చెబితే మహానటి సినిమానే గుర్తుకు వస్తుంది. మూవీలో సావిత్రిగా నటించి అందరి మన్ననలు అందుకుంది. ఇక కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. అప్పట్లో కీర్తి సురేష్‌ని వరుస హిట్స్ పలకరించిన ఇప్పుడు మాత్రం హిట్ దొరకడం కష్టంగా మారింది. గత కొంత కాలంగా టాలీవుడ్‌లో కూడా అవకాశాలు దక్కించుకోలేకపోతుంది. టాలీవుడ్ సినిమాలకు దూరంగా ఉంటు–న్న ఈ ముద్దుగుమ్మ.. కోలీవుడ్, బాలీవుడ్ లో మాత్రం పలు సినిమాలో నటిస్తూ బిజీ బిజీగా గడుపుతుంది. మొదట్లో పద్దతిగా ఉన్న కీర్తి సురేష్ ఇటీవల గ్లామర్ డోస్ కూడా పెంచింది. పెళ్లయిన తర్వాత అమ్మడు గ్లామర్ షోలకు దూరంగా ఉంటుందని అంతా అనుకున్నారు దీనికి భిన్నంగా ముందుకంటే మరింతగా గ్లామర్ షోలు చేస్తూ రెచ్చిపోతుంది. గత సంవత్సరం అట్లీ– నిర్మాణంలో విడుదలైన బేబీ జాన్ చిత్రం ద్వారా హిందీలోకి అడుగుపెట్టింది కీర్తి సురేష్. ఆ చిత్రంతో కీర్తి బాలీవుడ్‌లో సత్తా చాటాలని అనుకుంది. కాని మూవీ పరాజయం చెందడంతో తిరిగి దక్షిణాది సినిమాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకుందిట. రీసెంట్ గా కీర్తి సురేష్ మరో జాక్‌పాట్ కొట్టినట్టు తెలుస్తోందిసార్, లక్కీ బాస్కర్ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందనున్న చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించనున్నారట. సూర్యా 46వ సినిమాగా ఈ చిత్రం రూపొందుతుండగా, ప్రస్తుతం ఈసినిమాకు సబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ నడుస్తోంది. 7 ఏళ్ల క్రితం సూర్య, కీర్తి సురేష్ కాంబినేషన్ లో గతంలో ఒక సినిమా వచ్చింది. విగ్నేష్ శివన్ దర్శకత్వంలో వచ్చిన ఓ సినిమాలో వీరిద్దరు జంటగా నటించారు. కాని ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమా వచ్చిన దాదాపు 7 సంవత్సరాల విరామం తర్వాత మళ్ళీ సూర్యతో కలిసి నటిస్తుంది. మరి ఈ చిత్రంతో అయిన అమ్మడి ఫేట్ మారుతుందా చూడాలి.



# అల్లు అర్జున్- అట్లీ మూవీలో హీరోయిన్ ఫిక్స్.. భలే ఛాన్స్ కొట్టేసిందిగా..!



అల్లు అర్జున్ సినిమాలంటే జనాలలో ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బన్నీ నటించిన పుష్ప2 చిత్రం బాక్సాఫీస్ దగ్గర భారీ హిట్ కొట్టింది. ఈ చిత్రం ఏకంగా రూ.1800కోట్లు వసూలు చేసింది. దాదాపు –బాహుబలి 2– రికార్డులను బ్రేక్ చేసింది. క్రియేటివ్ జీనియస్ సుకుమార్‌తో కలిసి సంచలనాలకి తెర లేపిన బన్నీ ఇప్పుడు మరో భారీ సినిమాతో రాబోతున్నారు. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం సైన్స్ ఫిక్షన్‌గా, ఇండియాలో ఇప్పటి వరకు రాని జోనర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుంది. మూవీకి సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయి.ఇటీవల ముంబై బాంద్రాలోని మోహబూబా స్టూడియోస్ లో అల్లు అర్జున్ లుక్ టెస్ట్, కాన్సెప్ట్ ఫొటో షూట్ జరిగినట్లు సమాచారం. బన్నీ పాత్ర కోసం డైరెక్టర్ అట్లీ డిఫరెంట్ లుక్స్ ట్రై చేస్తున్నట్టు తెలుస్తుంది. రగ్గడ్ నుంచి స్టైలిష్ వరకు ఇలా చాలా ట్రై చేసిన అట్లీ చిత్రంలో అల్లు అర్జున్ ని ఓ భిన్నమైన ఇమేజ్ తో పరిచయం చేయాలని అనుకుంటున్నారట అట్లీ. అంతా అనుకున్నట్లు జరిగితే జూన్ చివరి వరకు చిత్రీకరణ ప్రారంభం కానుందని తెలుస్తుంది. సినిమా తారాగణానికి సంబంధించిన విషయాలను త్వరలోనే వెల్లడించనున్నారు. సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్ తో ఈ మూవీని నిర్మిస్తోంది. ఇందులో కథానాయికగా మృణాల్ ఠాకూర్‌ని పరిశీలిస్తున్నట్టు తెలుస్తుంది.